వైఎస్సార్ కళ్యాణమస్తు..
వైఎస్సార్ షాదీ తోఫా..
30 సెప్టెంబర్, 2022 న పథకం వెబ్‌సైట్ ను ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
1 అక్టోబర్, 2022 న పథకం ప్రారంభం..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వైఎస్సార్ కళ్యాణమస్తు.. వైఎస్సార్ షాదీ తోఫా..
పేద తల్లిదండ్రులు వారి కుమార్తెల వివాహాన్ని గౌరవప్రదంగా జరుపుకునేందుకు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, ముస్లిం మైనార్టీలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 242, పేజీలు : 8+4 వెల : 6.50


# చదువులను ప్రోత్సహించేందుకు జగనన్న ప్రభుత్వం వేస్తున్న మరో అడుగు..

దసరా శుభాకాంక్షలతో..

మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని అమలు పరుస్తూ..

జగనన్న ప్రభుత్వం — మేనిఫెస్టోలో చెప్పిన 98.44% హామీలు అమలు చేశాం, చేస్తున్నాం — JAGANANNA GOVERNMENT

## వైఎస్సార్ కళ్యాణమస్తు

## వైఎస్సార్ షాదీ తోఫా

30 సెప్టెంబర్, 2022 న పథకం వెబ్‌సైట్ ను ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..
1 అక్టోబర్, 2022 న పథకం ప్రారంభం..

## పిల్లల చదువు ఇంటికి వెలుగు – ఇల్లాలి చదువు వంశానికే వెలుగు..



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

పేద తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించి వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించి తమ సామాజిక బాధ్యత నిర్వర్తించేందుకు అండగా నిలుస్తూ.. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు" ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### వధూవరులిరువురుకీ 10th క్లాస్ ఉత్తీర్ణత తప్పనిసరి..

పిల్లల చదువును ప్రోత్సహించడం.. బాల్య వివాహాలను నివారించడం.. పాఠశాలల్లో చేరికల శాతాన్ని పెంచడం.. డ్రాపౌట్ రేట్‌ను తగ్గించడం.. లక్ష్యాలుగా "వైఎస్సార్ కళ్యాణమస్తు", "వైఎస్సార్ షాదీ తోఫా".. లబ్ధిదారైన వధువు, ఆమెను వివాహం చేసుకునే వరుడు తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, వివాహ తేదీ నాటికి వధువు వయస్సు 18, వరుడి వయస్సు 21 ఏళ్లు ఖచ్చితంగా నిండాలన్న నిబంధనలు పై పథకాల ద్వారా అమలు చేస్తున్న జగనన్న ప్రభుత్వం..

**గత ప్రభుత్వం**లో అరకొరగా కొన్ని వర్గాలకే ఆర్థిక సాయం.. అదీ సకాలంలో అందరికీ అందని వైనం.. సాయం కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దైన్యం.. అర్హులైన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ నెలల తరబడి జాప్యం చేసి 2018 నుండి ఈ పథకాన్ని ఎత్తివేసిన దుస్థితి.. 2018-19 సంవత్సరంలో ఏకంగా 17,709 లబ్ధిదారులకు రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి..

- మరి మన జగనన్న ప్రభుత్వంలో లంచాలకు, వివక్షకు తావు లేకుండా, కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగే దుస్థితి లేకుండా గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా "వైఎస్సార్ కళ్యాణమస్తు/వైఎస్సార్ షాదీ తోఫా"ల క్రింద అర్హులందరికీ సంతృప్త స్థాయిలో లబ్ధి..
- పేదల ఇంట్లో పెళ్లి కూడా ఆనందాల అనుభూతులను మిగిల్చేలా, గత ప్రభుత్వంలో అందిస్తామని ఎగ్గొట్టిన సాయానికి దాదాపు రెట్టింపు ఆర్థికసాయం..

## జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం వెనుక ఎంతో దూరదృష్టి ఉంది..! భవిష్యత్ గురించి ఆలోచన ఉంది..!! ప్రస్తుత అవసరాలు తీర్చడంతో పాటు భావి తరాలకూ మంచి జరగాలన్న తపన ఉంది..!!!

**పాఠశాలల్లో పిల్లల నమోదు శాతం పెంచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయడమే లక్ష్యంగా విద్యా రంగంలో జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలు..**

- ఒకవైపు పిల్లలను బడికి పంపించేలా తల్లులను ప్రోత్సహిస్తూనే, మరోవైపు డ్రాపౌట్ రేట్ తగ్గించడమే లక్ష్యంగా 75 శాతం హాజరు నిబంధనతో "జగనన్న అమ్మఒడి" ద్వారా తల్లులకు ఏటా రూ. 15,000 ఆర్థిక సాయం..
- "నాడు-నేడు" లో స్కూళ్ళు అభివృద్ధి చేయడమేగాక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు చిరకాలం నిలబడాలని, పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని "అమ్మఒడి" నిధుల నుండి స్కూల్ మెయింటెనెన్స్ ఫండ్(SMF), టాయిలెట్ మెయింటెనెన్స్ ఫండ్(TMF) ఏర్పాటు చేయడంతో పాటు నిర్వహణ బాధ్యతల్లో తల్లిదండ్రులను భాగస్వామ్యులను చేయడంతో వారికి ప్రశ్నించే హక్కు కల్పిస్తున్నాం..
- పాఠశాలల్లో టాయిలెట్ వసతి లేని కారణంగా బాలికల్లో డ్రాపౌట్ రేట్ ఎక్కువగా ఉండటం గమనించి దాన్ని తగ్గించడం కోసం నాడు-నేడు క్రింద పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక టాయిలెట్ల నిర్మాణం.. "స్వేచ్ఛ" పథకం ద్వారా 7వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న ఆడపిల్లలకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్ ల పంపిణీ..
- "జగనన్న గోరుముద్ద" ద్వారా ప్రతి రోజూ మెనూ మార్చి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన, మెరుగైన పౌష్టికాహారం..
- తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా, దాని వల్ల డ్రాపౌట్ ల సంఖ్య పెరగకుండా ఉండేందుకు పాఠశాల తెరిచిన రోజునుండే "జగనన్న విద్యాకానుక" ద్వారా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు (ఒక పేజీ తెలుగు, మరో పేజీ ఇంగ్లీషులో), నోట్ బుక్స్, యూనిఫాంతో సహా 9 వస్తువులతో కూడిన కిట్ ఉచితంగా అందజేత..
- మన విద్యార్థినీ, విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రాథమిక విద్య నుంచే పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన.. సీబీఎస్ఈతో సిలబస్ అనుసంధానం..
- ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా మన పిల్లలను సన్నద్ధం చేసేందుకు 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏటా రూ. 24 వేల విలువైన, శ్రీమంతుల పిల్లలకు మాత్రమే అందుబాటులో ఉన్న బైజూస్ స్టడీ మెటీరియల్.. ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదివే పిల్లలకు, బోధించే ఉపాధ్యాయులకు ఈ ఏడాది నవంబర్‌లో, ఇకనుంచి ప్రతి ఏడాదీ "జగనన్న విద్యాకానుక"లో భాగంగా రూ.16 వేలు విలువ చేసే ట్యాబ్ లు ఉచితంగా అందజేత...
- కాలేజీల్లో జవాబుదారీతనం పెరిగేలా, తల్లులకు ప్రశ్నించే హక్కు కల్పిస్తూ పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంగా "జగనన్న విద్యాదీవెన", భోజన, వసతి ఖర్చుల కోసం "జగనన్న వసతి దీవెన" క్రింద తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసి వారి ద్వారా కాలేజీలకు చెల్లింపు.. కరికులమ్ లో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను తీసుకురావడం, ఆన్ లైన్ వర్టికల్స్, ఇంటర్న్‌షిప్ లు...
- మరి ఇప్పుడు మరో అడుగు ముందుకు వేస్తూ వైఎస్సార్ కళ్యాణ మస్తు, వైఎస్సార్ షాదీ తోఫా పథకాల ద్వారా పిల్లల చదువును మరింత ప్రోత్సహించేలా చర్యలు..

### సత్ఫలితాలందిస్తున్న మన ప్రభుత్వ విద్యా సంస్కరణలు

- గత పాలకుల హయాంలో విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేసిన కారణంగా 2018లో కేంద్ర మానవ వనరుల శాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల చేరిక (జీఈఆర్) రాష్ట్రంలో కేవలం 84.48%గా నమోదైన దుస్థితి.. మన ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాల ఫలితంగా 2021 నాటికి మన రాష్ట్రంలో పాఠశాలల్లో విద్యార్థుల చేరిక (జీఈఆర్) 102.97%కి చేరింది..
- 2018-19 సంవత్సరాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు 37.21 లక్షలుగా ఉన్న విద్యార్థుల సంఖ్య 7 లక్షలు పెరిగి 2021-22 నాటికి 44.30 లక్షలకు చేరింది. అదే సమయంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 2 లక్షలకు పైగా పెరిగి 72.47 లక్షలకు చేరడం గమనార్హం.
- సెంటర్ ఫర్ బడ్జెట్ అండ్ గవర్నెన్స్ అకౌంటబిలిటీ & సేవ్ ది చిల్డ్రన్ ఫౌండేషన్ నివేదిక ప్రకారం 2020-21లో అంగన్ వాడీ చదువుల కోసం భారతదేశం జీడీపీ లో 0.1 శాతం, అంటే ఒక్కో చిన్నారికి దేశంలో సగటున రూ. 8,297 మాత్రమే ఖర్చు చేయగా, మన ప్రభుత్వం ఒక్కొక్క చిన్నారిపై జాతీయ సగటు కన్నా దాదాపు రెట్టింపు మొత్తం రూ. 15,152 ఖర్చు చేస్తూ దేశంలోనే అత్యధికంగా ఖర్చు చేసే రాష్ట్రాల సరసన నిలిచింది..

సలహాలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు టోల్ ఫ్రీ నెంబర్ **1902**

## తేడా గమనించండి..!

| క్రమ సంఖ్య | కేటగిరీ | గత ప్రభుత్వం అందిస్తామని ఎగ్గొట్టిన ఆర్థిక సాయం (రూ.లలో) | వైఎస్సార్ కళ్యాణ మస్తు/ వైఎస్సార్ షాదీ తోఫా క్రింద మన ప్రభుత్వం అందిస్తున్న సాయం (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | ఎస్.సి | 40,000 | 1,00,000 |
| 2 | ఎస్.సి (కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 3 | ఎస్.టి | 50,000 | 1,00,000 |
| 4 | ఎస్.టి(కులాంతర వివాహం) | 75,000 | 1,20,000 |
| 5 | బి.సి | 35,000 | 50,000 |
| 6 | బి.సి(కులాంతర వివాహం) | 50,000 | 75,000 |
| 7 | మైనార్టీలు | 50,000 | 1,00,000 |
| 8 | విభిన్న ప్రతిభావంతులు | 1,00,000 | 1,50,000 |
| 9 | భవన, ఇతర నిర్మాణ కార్మికులు, | 20,000 | 40,000 |

## దరఖాస్తు చేసుకునే విధానం...

- అక్టోబర్ 1వ తేదీ నుండి పథకం అమలు.. అర్హులైన పేదలందరూ గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా వైఎస్సార్ కళ్యాణమస్తు / వైఎస్సార్ షాదీ తోఫా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చు..
- ఈ పథకం క్రింద లబ్ధి పొందడానికి వధూవరులిద్దరికీ ఇది తొలి వివాహమై ఉండాలి.. వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించేలా సదరు అక్కచెల్లెమ్మలకు ఈ నిబంధన నుండి మినహాయింపు..
- వధూవరులు వివాహమైన 60 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాన్ని సంప్రదించాలి.. వివాహ ధృవీకరణ పత్రాన్ని సచివాలయంలో ధరఖాస్తు చేసుకుని పొందవచ్చు..
- గ్రామ/వార్డు సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ /వార్డు వెల్ఫేర్ & డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ లను కలిసి లేదా వాలంటీర్ సహాయంతో వివాహ ధృవీకరణ పత్రం, పెళ్లి ఫొటోలు, వధూవరుల పదవ తరగతి పాస్ సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డులు తదితర అవసరమైన డాక్యుమెంట్‌లు అందజేస్తే, వారు నవశకం బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో పత్రాలను అప్‌లోడ్ చేసి దరఖాస్తును ప్రాసెస్ చేయడంతో పాటు అర్హులందరికీ లబ్ధి అందేలా సహకరిస్తారు.
- సంబంధిత అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వివరాలను ధృవీకరించుకుని ప్రతి ఏడాది త్రైమాసికానికి ఒకసారి చొప్పున జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ లలో ఆ త్రైమాసికానికి సంబంధించిన అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందిస్తారు..
- పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు నవశకం బెనిఫిషియరీస్ మేనేజ్ మెంట్ పోర్టల్ https//gsws-nbm.ap.gov.in/ వెబ్ సైట్ లో పొందవచ్చు..

శ్రీ. మేరుగ నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 242, పేజీలు : 8+4 వెల : 6.50


### కాబూల్‌లో ఆత్మాహుతి దాడి: 23 మంది మృతి
5లో

### సిడిఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్ చౌహాన్

# ఆరోగ్యశ్రీలోకి మరిన్ని చికిత్సలు

## 15 నుంచి 3254 చికిత్సావిధానాలు అందుబాటులోకి

## ప్రభుత్వాసుపత్రుల్లో డైట్ చార్జీలు పెంపు: సిఎం జగన్

## ఆరోగ్యశ్రీకి యేడాదికి రూ.2500కోట్లు

## ఆరోగ్య ఆసరాకు రూ.300 కోట్లు

## రాష్ట్రానికి ఆరు ఆయుష్మాన్ భారత్ అవార్డులు



**విజయవాడ,సెప్టెంబరు30.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్న రోగులకు ఆహారఖర్చు(డైట్ చార్జీ)లు పెంచుతున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆరోగ్యశ్రీ పరిధిలోని రోగులకు అందిస్తున్నట్లే వారికి డైట్ చార్జీలు పెంచి ఇస్తామని తెలిపారు.ప్రస్తుతమిస్తున్న ఆహార ఖర్చుకు తోడు మరో రూ.100 అదనంగా ఇస్తామన్నారు.విలేజీ క్లినిక్‌ల్లో 12 రకాల వ్యాధి నిర్ధారణ కిట్లు,67రకాల మందులు అందుబాటులో ఉంచుతామన్నారు.అంతేకాకుండా ఇప్పటికే ప్రతి విలేజీ క్లినిక్ పరిధిలో కోవిడ్ వ్యాధి నిర్ధారణ కిట్ అందుబాటులో ఉంటుందన్నారు.వ్యాధి నియంత్రణ మందులుంటాయన్నారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అనుబంధ సేవల కింద ఏడాదికి రూ.2500కోట్లు వ్యయం చేస్తుందన్నారు.ఆరోగ్య ఆసరాకు రూ.300కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. 108.104 అత్యవసర వైదసేవల సంచార వాహనాలకు రూ.400 కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.డిసెంబరు నాటికి సంచార వైద్యాన్ని అందించే 104 వాహనాలను కొత్తగా 432 అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇప్పుడున్న వాహనాలతో కలిపి మొత్తం1108 సంచార వైద్యవాహనాలు అందుబాటులోకి వస్తాయన్నారు.వైద్య ఆరోగ్యంలో ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు.ఏపీకి ఆరు ఆయుష్మాన్ భారత్ అవార్డులు లభించాయన్నారు.10 అవార్డులుంటే నాలుగు మాత్రమే ఇతర రాష్ట్రాలకు వెళ్ళాయన్నారు.ఇది మనం పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా చేస్తున్న సేవకు లభించిన ప్రశంస అన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలోకి కొత్తగా 750కిపైగా కొత్తగా ప్రొసీజర్లు( చికిత్సా విధానాలు) అదనంగా చేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దీంతో మొత్తంగా ఆరోగ్యశ్రీ కింద 3,254చికిత్సా విధానాలు అందుబాటులోకి వస్తాయన్నారు. శుక్రవారం వైద్యఆరోగ్యశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో కీలక సమీక్షను నిర్వహించారు.ఏపీకి లభించిన ఆయుష్మాన్ భారత్ అవార్డులను ఈ సమావేశంలో మంత్రి రజనీ,అధికారులతో కలిసి సీఎం జగన్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రొసీజరులతో కలిపి అక్టోబరు15 నాటికి ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.ముందుగా అనుకున్న ప్రకారం అక్టోబరు 5 నాటికే ఈ ప్రొసీజర్లు అమలులోకి రావాలన్నారు.కొన్ని సాంకేతికంశాల కారణంగా జాప్యం జరిగిందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌కుడా ఇదే సమయానికి ప్రారంభమవుతుందన్నారు.నప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలో ఫ్యామిలీ డాక్టర్ విధానం అమలులోకి వస్తోందన్నారు.కాబట్టి క్యాన్సర్‌ను గుర్తించడం సులువు అవుతుందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసే 16 వైద్యకళాశాలతో కలిపి మొత్తం 27 మెడికల్ కాలేజీల్లోను క్యాన్సర్ నివారణకు రెండేసీ చొప్పున లైనాక్ మిషన్ ఉండే విధంగా ఉండేలా బ్లూప్రింట్ సిద్ధం చేయాలన్నారు.వీటితో పాటుగా పార్వతీపురం మన్యం జిల్లాలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాల న్నారు. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా కార్యక్రమాలతో పాటుగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి ముంగిటికి వైద్యసేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆరోగ్యశ్రీకింద ప్రతి నెలా ≫2



శుక్రవారం గాంధీనగర్‌లో 'వందేభారత్'ఎక్స్‌ప్రెస్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# 'వందేభారత్'ఎక్స్‌ప్రెస్ ప్రారంభించిన ప్రధాని

## గాంధీనగర్, ముంబయి మధ్య ప్రయాణం

## రైలులో కొంతదూరం ప్రయాణించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్ :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ గుజరాత్ పర్యటనలో భాగంగా గాంధీనగర్, ముంబయి మధ్య సెమీ హైస్పీడ్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించారు. ఆ రైలులో కొంతదూరం ప్రయాణించారు. శుక్రవారం ఉదయం గం.10.30 సమయంలో గాంధీనగర్ క్యాపిటల్‌క రైల్వే ≫2



మీడియా సమావేశంలో మంత్రి అమర్నాథ్

# విశాఖలో ఐటి అభివృద్ధికి చర్యలు

## రాష్ట్ర పరిశ్రమల మంత్రి అమర్నాథ్

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలో ఐటీ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర ఐటి, భారీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్రవారం మంత్రి జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్‌లతో, ఇన్ఫోసిస్ ప్రతినిధులతో కలిసి సిరిపురం ప్రభుత్వ అతిథిగృహంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ మాట్లాడుతూ రుషికొండ ఐటి హిల్స్ వరకూ ఉద్యోగుల సౌకర్యార్థం ఎసి బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉద్యోగుల భద్రత నిమిత్తం రోడ్లలో లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్, టాక్సీలకు జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. శానిటేషన్ నిర్వహణకై జివిఎంసీ తగు చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళా ఉద్యోగినుల భద్రతకై తగు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రవాణా, సెక్యూరిటీ, హెల్త్‌కేర్ సదుపాయాలు, సిసి కెమెరాలు, ఏర్పాటు శానిటేషన్ ఇంకా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఐటి హిల్స్‌కు దగ్గర్లో వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని, గీతం వైద్య కళాశాల ఆరిలోవ హెల్త్ సిటీ దగ్గర్లో ఉన్నాయన్నారు. ఇన్ఫోసిస్ అధ్యక్షుడు రఘు బొడ్డుపల్లి మాట్లాడుతూ విశాకలో డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి ఇక్కడి ఇంజనీరింగ్ విద్యార్థులకు సంస్థకు అసవరమైన రీతిలో శిక్షణ ఇచ్చి తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఇన్ఫోసిస్ ప్రతినిధులు బి. శ్రీనివాస్ సెక్యూరిటీ హెడ్, ఎ.కులకర్ణి, రీజనల్ హెడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, వెంకటేష్ సంగం రీజనల్ హెడ్ ఫెసిలిటీస్, ఎన్. సురేష్ డెలివరీ హెడ్, గణేష్ రిజనరల్ మేనేజర్ సెక్యూరిటీ , ఎస్‌డిసి రంగయ్య, జనరల్ మేనేజర్ డిఐసి రామలింగరాజు, రీజనల్ ఆర్టీసీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధ్యక్షబరిలో ముగ్గురు నేతలు

## దిగ్విజయ్ కూడా వెనక్కి

## తెరపైకి మల్లికార్జున ఖర్గే

## శశిథరూర్, త్రిపాఠి నామినేషన్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షపదవికి జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో నెలకొన్న కోల్డ్‌వార్‌కు తెరపడింది. నిన్న మొన్నటివరకూ రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్‌పేరు ప్రముఖంగా వినవచ్చింది. అయితే జోడుపదవుల సంస్కృతికి స్వస్తిచెప్పాలని, ఒక వ్యక్తికి ఒకేపదవి అన్న సిద్ధాంతాన్ని అమలుచేయడంతో రాజస్థాన్ సీఎం పదవిని వదులుకునేందుకు గెహ్లోత్ ఇష్టపడలేదు. దీనితో ఆయన అధ్యక్ష ఎన్నిక రేసునుంచి తప్పుకున్నారు. అలాగే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్‌సైతం రేసునుంచి తప్పుకుంటున్నట్లుప్రకటించారు. తాజాగా ఇపుడు కేరళ కాంగ్రెస్ సీనియర్‌నేత శశిథరూర్; రాజ్యసభ విపక్షనేత కేంద్ర మాజీ మంత్రి మల్లిఖార్జున్‌ఖర్గే, కెఎన్ త్రిపాఠిలు మాత్రమే రేసులో ఉన్నారు. నామినేషన్ల దాఖలుకు శుక్రవారం తుదిగడువు కావడంతో ముగ్గురు నాయకులు తమతమ నామి ≫2



మల్లిఖార్జున ఖర్గే, త్రిపాఠి, శశిథరూర్



శుక్రవారం న్యూఢిల్లీలో ఆశాపరేఖ్‌కు ఫాల్కే అవార్డు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# ఆశాపరేఖ్‌కు ఫాల్కే ప్రదానం

## జాతీయ చలనచిత్ర అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

## అజయ్‌దేవ్‌గన్, సూర్యకు ఉత్తమ నటుడు పురస్కారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** బాలివుడ్ సీనియర్‌నటి ఆశాపరేఖ్ సినీరంగంలో అత్యున్నతంగా భావిస్తున్న దాదాసాహెబ్ పాల్కే అవార్డును స్వీకరించారు. శుక్రవారం విజ్ఞాన్ భవన్‌లోజరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా ఆమె ఈ అవార్డు అందుకున్నారు. 79ఏళ్ల సీనియర్ నటి 2020 సంవతసరానికిగాను పాల్కే అవార్డుకు నామినేట్ అయ్యారు. తన 80వ పుట్టినరోజుకు ఒకరోజు ముందే ఈ గుర్తింపు తనకు రావడంతన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. కరోనా మహమ్మారికారనంగా జాతీయ ఫిలిం అవార్డులు ఏడాదిపాటు ఆలశ్యం అయ్యాయి.బాలనటిగా బాలివుడ్‌లో 1952లో ఎంట్రీప్రవేశించి ఆస్మాన్‌తో తెరంగేట్రం చేసారు. తీస్రీమంజిల్, కటిపతంగ్, కారవాన్ వంటి చిత్రాలు ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దిల్‌దేఖో, జబ్ ≫2


# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నాగరాజు, నరసింహా రెడ్డి

## ప్రకటించిన పిడిఎఫ్ పక్షనేత లక్ష్మణరావు



ఐక్యతనుచాటుతున్న పిడిఎఫ్ నేతలు

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో:** రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు డాక్టర్ పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను పిడిఎఫ్ అభ్య ర్థులుగా పిడిఎఫ్ (ప్రొగ్రసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) పక్ష ఉప నాయకులు కెఎస్.లక్ష్మణరావు ప్రకటించారు. అనంతపురం నగరంలోని కనకదాసు కళ్యాణ మండపంలో అభ్యర్థుల పరిచయ కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అభ్యుదయ, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ, సామాజిక తరగతులకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఎస్.లక్ష్మణరావుపై ఇద్దరి పేర్లను ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలి ఏర్పాటైన తరువాత ప్రజాస్వామిక గొంతుకలుండాలన్న ఉద్దేశ్యంతో పిడిఎఫ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని 3వ తరుపున ప్రజా సమస్యలను మండలిలో వినిపించడం జరుగుతోందన్నారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ఈ ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. శాసనసభలో ఇప్పుడు వ్యక్తిగత దూషణలు తప్ప ప్రజా సమస్యలను అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులుచర్చించే పరిస్థి తుల్లేకుండా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. పిడి ఎఫ్ఎమ్మెల్సీలు ఒక్కటే ప్రజా సమస్యలను మండలిలో గట్టిగా వినిపించడం జరుగుతోందన్నారు. అందుకే రాయలసీమ పశ్చిమ నియోజకవర్గానికి నాగరాజు, కత్తి నరసింహ్మా రెడ్డిలను గెలిపించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. గఫూర్ మాట్లాడుతూ సిఐటియు తరుపున ఇద్దరు అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. వారి విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికార, ధన, బలంతో గెలిచేందుకు కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులకున్నది ప్రజాబలమన్నారు. కావున వీరి విజయానికి సమిష్టిగా పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. పిడిఎఫ్ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటూ డాక్టర్ పోతుల నాగరాజు ప్రజాసమస్యల పరిష్కారానికి అహర్నిశలు పని చేస్తున్న సీనియర్ పిడిఎఫ్ నాయకుల మార్గదర్శకాలకు అనుగుణంగా తాను నడుచుకోవడం జరుగుతుందని పోతుల నాగరాజు పేర్కొన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలు అనేకమున్నాయన్నారు. వీటి పరిష్కారం కోరుతూ పోరాటాలు నిర్వహించేవారి పట్ల ప్రభుత్వం నిర్బంధం విధిస్తోందన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని, ప్రభుత్వశాఖల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగానున్నాయని తెలిపారు. వీటిని మూడు న్నరేళ్లుగాభర్తీచేయలేదన్నారు.వెనుకబడిన ప్రాంతాల ≫2



# కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 62.25 కోట్లు |
| మరణాలు-65.47 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 3,938 |
| మరణాలు - 9 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 93 |
| మృతులు -0 |

# టెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉపాధ్యాయుల అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు విడుదలయ్యాయి.ఈ పరీక్షల్లో 58.07% మంది అర్హత సాధించినట్లు రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. టెట్‌ను ఆన్‌లైన్‌లో విడతల వారిగా నిర వ్హించినందున నార్మలైజెషన్ విధానాన్ని అమలు చేసారు.మొత్తం 150 మార్కులకు జనరల్ కేటగిరి అభ్యర్థులు 60%,బీసీలు 50% ఎస్సీ, ఎస్టీ.దివ్యాంగ,మాజీ సైనికోద్యోగుల పిల్లలకు 40% మార్కులు సాధించాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది టెట్‌కు 4,07,329 మంది హాజరయ్యారు.అభ్యర్థులు తమ మార్కులు వివరాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సివుంటుంది.

# బిగ్‌బాస్ షోలో అశ్లీలతపై ఎపి హైకోర్టు అసహనం

## షోను బ్యాన్ చేయాలన్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

## కేసు తదుపరి విచారణ 11కు వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** బిగ్‌బాస్ షోలో అశ్లీలతపై ఏపీ హైకోర్టు అసహనాన్ని వ్యక్తం చేసింది.బిగ్‌బాస షోను బ్యాన్ చేయాలని దాఖలైన పిల్‌పై ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.బిగ్‌బాస్ షోలో అశ్లీలత పాలు అధికంగా ఉంటుందనే ఆరోపణలు ≫2

# సప్తగిరులు కిటకిట

## ● బ్రహ్మోత్సవాలలో అత్యధికంగా పెరిగిన రద్దీ ● గరుడసేవకు ముందే నిండిన కొండ


**పద్మనాభమ్/తిరుమల**

సాధారణంగా తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం, ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని ఈ మాసంలో భక్తితో మొక్కితే కోర్కెలు తీర్చుతాడనే విశ్వాసంతో దక్షిణ భారతదేశంలోని భక్తులు ఏడుకొండలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శనం చేసుకుంటారు. ఈ మాసంలో ఐదు శనివారాలకు అత్యంత విశేషముంది. అక్టోబర్ 1(నేడు) పెరటాసి మాసం శనివారం రెండవ వారం కావడం, శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడసేవ శనివారమే జరుగుతుండటంతో భక్తులు తండోపతండాలుగా తిరుమలకు చేరుకుంటున్నారు. మూడురోజులు సాధారణంగా ఉన్న గ్యాలరీలు, తిరుమలకొండ శుక్రవారం ఉదయానికి భక్తులతో నిండిపోయింది. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో సుమారు 1.50లక్షలమంది భక్తులు చేరారు. ఈ భక్తజనం శనివారంరాత్రి గరుడసేవ వరకు ఇలాగే కొనసాగుతుంది. ఇంకా భక్తులు పెరిగే అవకాశం ఉంది.



ఈ నేపథ్యంలో వేంకటేశ్వరునికి జరిగే బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత ఉన్న గరుడవాహనసేవ రాత్రి 7గంటలకు మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 3లక్షల మంది భక్తులకు వాహనసేవ వీక్షించేలా టిటిడి ఏర్పాట్లుచేపట్టింది. ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో 2.50 లక్షలమందిభక్తులు స్వామి వారిని దర్శిం ≫2

# మనది పేదప్రజలున్న ధనిక దేశం: గడ్కరీ
5లో



# వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీ తోఫాల వెబ్‌సైట్ ప్రారంభం

## నేటి నుంచి పథకాలు అమలు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** పిల్లల చదువును ప్రోత్సహించడంతో పాటుగా, బాల్య వివాహాలను నివారించడం,పాఠశాలల్లో చేరిక శాతాన్ని పెంచడం,చదువు మధ్యలో ఆపే వారికి సంఖ్యను నియంత్రించడం లక్ష్యంగా ఏపీ ప్రభుత్వంవైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోపాల పథకాలను అందుబాటులోకి తెచ్చింది.అక్టోబరు1 నుంచి ఈ పథకాలు అమలులోకి రానున్నాయి.వీటికి సంబంధించిన వెబ్‌సైట్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోపాల పథకాలకు దరఖాస్తు చేసుకునే వధువువరులిద్దరు కచ్చితంగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాలి. చదువును ప్రోత్సహించే దిశలో ఈ నిబంధనను తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వివాహ తేదీ నాటికి వరుడు వయస్సు 21ఏళ్ళు, వధువు వయస్సు 18 ఏళ్ళుగా ఉండాలనే నిబంధన కచ్చితం చేసింది. ప్రభుత్వం కల్యాణమస్తు కార్యక్రమం కింద ≫2


వార్త

ఆరోగ్యం కలవాడే యవ్వనవంతుడు,
రుణంలేనివాడు ధనవంతుడు.
-టెన్నిసన్

# కాగితాల్లోనే గిరిజన సంక్షేమం!

గిరిజన సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని దేశవ్యాప్తంగా వేలాది కోట్లు వెచ్చిస్తున్నామని, ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా మరొక పక్క కనీస వైద్యం, విద్య లాంటి సదుపాయాలు లేక అర్థాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్యసదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక, పౌష్టికాహారం లోపించి లక్షలాది మంది గిరిపుత్రులు అనేక వ్యాధుల బారినపడుతున్నారనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా భావిభారత పౌరులుగా ఎదగాల్సిన అనేక మంది గిరి బాలలు రేచీకటి, గ్లోకోమా, క్యాటరాక్ట్, విటమిన్ -ఏ లోపంతో క్రమేణా కనుచూపు కోల్పోతున్నారనే వార్తలతో ఆందోళన చెందని ప్రజాస్వామ్యవాదులు ఉండరు. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే క్రమేణా మూసుకుపోయి అంధులుగా మారితే ఆ వ్యక్తితోపాటు ఆ కుటుంబం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందోఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం ప్రకృతితోపాటు తోటిమానవుడు దోపిడీలతో గిరిజన ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గిరిపుత్రులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారి దరికి చేరడంలేదు. ఈ విషయం ఎన్నోసార్లు పాలకులు కూడా అంగీకరించక తప్పలేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటి అమృతోత్సవాలు జరుపుకుంటున్నావారి బతుకుల్లో మాత్రం ఏమాత్రం మార్పురాలేదనే చెప్పొచ్చు. భారత రాష్ట్రపతిగా గిరిజన తెగకు చెందిన ద్రౌపతిముర్ము ఇటీవల బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసుల సమస్యలపై మళ్లీ విస్తృత చర్చ జరుగుతున్నది. ఆరోగ్యం, పౌష్టికాహారం, కనీస వసతులు వంటివి వారికి ఇంకా దూరంగానే ఉన్నాయి. పదకొండేళ్ల క్రితం జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో దాదాపు పదకొండు కోట్ల మంది గిరిజనులు ఉన్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే ఆదివాసుల ఆరోగ్య పరిరక్షణకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు అందడం లేదు. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితిని సమగ్ర అధ్యయనం చేసేందుకు దశాబ్దం క్రితం గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు డాక్టర్ అబయ్‌బంగ్ నేతృత్వంలో కమిటీని నియమించారు. ఆ కమిటీ అనేక ఆదివాసుల ప్రాంతాలను పర్యటించి సమగ్రంగా అధ్యయనంచేసి 2018లో నివేదిక సమర్పించింది. ఆయా ప్రాంతాల్లో మలేరియా కేసులుఅత్యధికంగా నమోదు అవుతున్నాయని, ప్రతి నలుగురిలో ఒకరు అధికరక్తపోటుతో బాధపడుతున్నారని వెల్లడించింది. దేశవ్యాప్తంగా పౌష్టికాహార లోపంపై జరుగుతున్న పోరాటంలో ఆదివాసుల ప్రాంతాలపై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా వైద్యం విషయంలో పూర్తిగా నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. ఎండాకాలం పోయి వర్షాకాలం ఆరంభమయ్యే సమయంలో పాతనీరు, కొత్తనీరు కలయికతోపాటు వాతావరణంలో వచ్చేమార్పుల వల్ల ఈ మలేరియా, డయేరియా, స్వైన్ ఫ్లూ, డెంగ్యూ లాంటి వ్యాధులు విజృంభించడం ప్రతియేటా సర్వసాధారణ మైపోయింది. గిరిజనుల అనారోగ్యాన్ని, వారుపడుతున్న ఇక్కట్లను రాజకీయ అవసరాల కోసమే వాడుకునే ప్రయత్నం చేస్తున్నారేతప్ప త్రికరణశుద్ధిగా వారి సమస్యల పరిష్కారానికి అడుగులు పడడంలేదనే చెప్పొచ్చు. ప్రతి పక్షంలో ఉన్న నాయకులుకొందరు గిరిజన ప్రాంతాలకు వెళ్లివారిని కలుసుకొని పరామర్శించడం, ప్రభుత్వంపై ధ్వజమెత్తడం,అలాగే అధికారంలో ఉన్న వారు అంతగా పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో వారికికేటాయించిన నిధులు ఇప్పటికీ పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హం కాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించి వారికి కేటాయించిన నిధులువారికి అందేలా చూడటంలో పాలకులు విఫలమవుతున్నారు. వాస్తవంగా చూస్తే 1970 లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి గిరిజన సంక్షేమశాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక్ భీమ్‌రావును తొలి గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలనపడి ఉన్న హైమండర్ఫ్ నివేదికలోని సిఫార్సులను అమలు చేసేందుకు శ్రీకారంచుట్టారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటుకు నాంది పలికింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిది ఐటిడిఏల ద్వారా వందలాది కోట్లు అప్పటినుంచి ఖర్చుపెడుతూనే ఉన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కొంతవరకు భవనాలను నిర్మించారు. డాక్టర్లను, కిందిస్థాయి ఉద్యోగులను నియమించే ప్రయత్నాలుచేశారు. కానీవారిని గిరిజన ప్రాంతాలకు పంపడంలో విఫలమవుతున్నారు. గిరిజనులకు వైద్య సిబ్బందిని అందు బాటులో ఉంచలేకపోతున్నారు. దీనికితోడు సరఫరా అవుతున్న మందులు నాసిరకంగా ఉండడంతో రోగాలు తగ్గక, నమ్మకం సన్నగిల్లి గిరిజనులు తమ పాత నాటువైద్యం వైపే మొగ్గుచూపుతున్నారు. పసర్లతో, వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యం చెడ గొట్టుకుంటున్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా గిరిజనాభి వృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేలాది కోట్లప్రజాధనాన్ని వెచ్చిస్తూనే ఉన్నారు. నిజానికి అందులో నాలుగోవంతు వారికిచేరినా ఈ పరిస్థితి దాపురించే అవకాశమేలేదు. రాజకీయాలకు అతీతంగా వారిఅభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగావైద్యం, విద్యవంటికనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.

ఏడాదికి ఓ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.



ఫ్రాంక్లిన్

విషం ఒకసారి మాత్రమే పనిచేస్తుంది. చెడు గ్రంథం నిరంతరాయంగా ప్రజల మనసుల్ని కలుషితం చేస్తూంటుంది.



జాన్‌ముర్రే

## ప్రజావాక్కు

### అపరిశుభ్రతకు నిలయం బెంగళూరు

భారతదేశంలోనే ప్రసిద్ధి పొందినటువంటి బెంగళూరు రైల్వే స్టేషన్, పట్టణం కూడా అపరిశుభ్రతకు మారుపేరుగా నిలుస్తుంది. భారతదేశంలోనే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు నిలయంగా, సిలికాన్ సిటీగాపేరుగాంచిన బెంగళూరు పట్టణం చెత్తాచెదారంతో దుమ్ముధూళితో నిండి ఉండి వివిధ ప్రదేశాల నుండి బెంగళూరుకి వచ్చేవారు అసౌకర్యానికి గురి అవుతూ ఉన్నారు. యేటా పర్యాటకుల ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న పాలకులు పరిశుభ్రత మీద దృష్టిపెట్టడం లేదు. అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యంగా బెంగళూరు రైల్వే స్టేషన్ సమీపంలో చెత్తాచెదారం అస్తవ్యస్తంగా ఉంది. దసరా సెలవులు రావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి అనేక మంది ఉపాధ్యాయ, ఉద్యోగ కుటుంబాలు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా బెంగళూరు వైపు వస్తూంటారు. క్లీన్ సిటీగా పేరుగాంచిన బెంగళూరు రాష్ట్రం అపరిశుభ్రతకు నిలయంగా మారడంతో పర్యాటకులు చీదరించుకుంటున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజల సౌలభ్యం కొరకు విజయవాడ, విశాఖపట్నంలో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరాల కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వంవైపు నుంచి ఎటువంటి స్పందన లేదు. మూడు రాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధిసాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను వెంటనే విజయవాడ,విశాఖలో ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యంచేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మేడిపండు ప్రగల్భాలు!

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఎపి ఫస్ట్ అని ముఖ్యమంత్రి అంటున్నారు. అయితే సెప్టెంబరు మాసం ముగుస్తున్నా, దాదాపు15వేల చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు ఇవ్వవలసిన 785 కోట్ల రూపాయల ప్రోత్సాహం ఈరోజు వరకు విడుదల చేయలేదు. ప్రోత్సాహకం కోసం పరిశ్రమల వారు ఎదురుచూస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. మరి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కి అర్థమేమిటో. అయిన దానికికానిదానికి నిత్యం మీడియా ముందుకు వస్తున్న సలహాదారులైనా వివరణ ఇస్తే బాగుంటుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎలక్ట్రికల్ బస్సులతో ఎంతో మేలు

ప్రజారవాణా రంగంలో ఎపిఎస్‌ఆర్టీసీ నూతన శకానికి నాంది పలికింది. అలిపిరి బస్సుడిపో కేంద్రంగా తిరుమల, తిరుపతి మధ్య తొలిసారిగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బస్సులు వినియోగంలోపర్యావరణానికి ఎంతో మేలు జరగనుంది. పర్యావరణాన్ని దెబ్బతీసే హానికరమైన కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. శబ్ద,వాయుకాలుష్యం తగ్గుతుంది. ఆర్టీసీకి డీజిల్ భారంతగ్గనుంది. ఈబస్సు నడపడానికి కిలోమీటర్‌కు కేవలం రూ.8 ఖర్చు మాత్రమే కావడం ఆర్టీసీకి కూడా ఎంతో లాభదాయకం. ప్రయాణికులకు కూడాశబ్దంలేని ఆహ్లాదకరమైన, సౌకర్యవంతమైన ప్రయాణం చేసే అవకాశం లభించింది. ఎలక్ట్రిక్ వాహనాలకు ఆశాజనకమైన భవిష్యత్తు ఉంది. రానున్న రోజుల్లో ఆర్టీసీ మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడపడానికి ముందుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### దురాశ దుఃఖానికి చేటు

సభలు, సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారం చేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. వీరిరువురు కలిసి కె.సి.ఆర్‌పై నిప్పులు చెరుగుతున్నారు. టి.ఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ ఇంకా మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు. కె.సి.ఆర్‌ను గద్దెదించాలనే ఏకైకలక్ష్యంతో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎత్తుగడలు వేస్తున్నారు. కెసిఆర్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నారు. పదవులు, అధికారం కోసం దిగజారిపోతున్నారు. రానున్న ఎన్నికలలో ఈ పార్టీల వారికి ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పకమానరు.

-మిధునం, హైదరాబాద్

### ధూమపానానికి దూరంగా ఉండాలి

భూమిలో పండే పొగాకు భూమిని కలుషితం చేయడంతోపాటు ప్రజలఆరోగ్యాన్ని కూడాదెబ్బతీస్తుంది. మనదేశంలో ఊపిరితిత్తుల కేన్సర్‌కి ప్రధాన కారణం పొగాకు ఉత్పత్తుల వినియోగమేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 90శాతం ఊపిరితిత్తుల కేన్సర్‌కు కారణం సిగరేట్ తాగడమే. ఇటీవల ఎక్కడ చూసినా పొగతాగరాదు అనే నోటీసు బోర్డు కన్పిస్తుంది. ఇవి కేవలం ప్రకటనలకే పరిమితం అయ్యాయి. అమలు మాత్రం ఎక్కడా జరగడం లేదు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యార్థుల జీవితాలతో ఆటలాడొద్దు!

పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయలు తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికి మించి శ్రమ చేస్తున్నారు. ఈ చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరోకపక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు.

దామెర్ల సాయిబాబ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలనే ఏకంగా అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. కాలేజీలకు కాలేజీలే మూకుమ్మడిగా అమ్మకాల వ్యాపారం జరుగుతున్నది. ఈ రాష్ట్రం, ఆరాష్ట్రం అని కాదు. దేశమంతా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. అందులో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. విద్యాశాఖ అసమర్థతకు, పాలకుల చేతకానితనానికి, అవినీతి, రాజకీయ జోక్యానికి నిదర్శనంగా విద్యావ్యాపారం మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న వ్యాపారాల్లో గతంలో కోట్లు గడించి లక్ష్మీపుత్రులైన వారిలో దళారులు కొందరు కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు నేరుగా విద్యావ్యాపారంలో పాలుపంచుకుంటున్నారు. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో,నగరాల్లో ప్రైవేట్ పాఠశాలలు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధాలు లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం తలెత్తలేదు. కానీ మారిన పరిస్థితుల్లో పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు నీతులు ఎన్ని వల్లిస్తున్నా, విద్యావిధానంలో నానాటికీ రాజకీయ జోక్యం పెరగడంతో అందుకు రెట్టింపుస్థాయిలో ప్రభుత్వ విద్యలో నాణ్యత దిగజారిపోయింది. ఇంకా దిగజారిపోతున్నది. దీనికితోడు మమ్మీ,డాడీ చదువులపై మోజు పెరగడంతో దానిని ఆసరాగా తీసుకొని అత్యంత లాభసాటి వ్యాపారంగా మార్చివేశారు. బీదాబిక్కి జనం సైతం ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేక మరోదారిలేని వారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. ఇంతకాలం గ్రామాలకు ఈప్రైవేట్ వ్యాపారం సోకకపోవడంతో పట్టణాలకు పంపించి, చదివించే ఆర్థికస్తోమత లేని మధ్యతరగతివారు సైతం తప్పని పరిస్థితుల్లోనే ప్రభుత్వ విద్యపై ఆధారపడుతున్నారు. గత ఒకటి రెండు దశాబ్దాలుగా మండల కేంద్రాలకు, చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈ విద్యావ్యాపారం విస్తరించింది. ఇంకా విస్తరిస్తున్నది. మరోకపక్క తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని మిగిలినవన్నీ పక్కకు పెట్టి ఆ కోణంలో అడుగులు వేస్తున్నారు. తమ పిల్లలను చదివించుకోవడం ఒక్కటే తమ జీవిత లక్ష్యంగా భావిస్తున్నారు. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సివస్తున్నది. పిల్లల చదువుల కోసమే పల్లెల నుంచి పట్టణాలకు వలస వచ్చి వాచ్‌మెన్‌లుగానో, లేక రోజువారీ కూలీగానో ఏదో చిన్న జీవనోపాధి చూసుకొని, ఆ వచ్చే కొద్దిపాటి జీతంలోనే జాగ్రత్తగా పొదుపు చేసుకొని ఫీజులు కడుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా చదువు అంటే ఇంజినీరింగ్, మెడిసిన్ అనే ధ్యేయంగా ఏడెనిమిది తరగతుల నుంచే అధిక శాతం విద్యార్థులు ఈ చదువుల్లో మునిగి తేలుతున్నారు. ప్రభుత్వం ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాలవరకు బాగానే ఉంటాయి. ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. ప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య మరింత గందరగోళంగా తయారవుతున్నది. విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ దశలోనే. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలకదశ ఇదే. అందుకే ఈ స్థాయిలో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి లక్షలాది రూపాయల తెచ్చి వెచ్చిస్తున్నారు. విద్యార్థులు కూడా ఇళ్లు, ఒళ్లుపట్టించుకోకుండా తపస్సుమాదిరి ఈ రెండేళ్లపాటు అహర్నిశలు కష్టపడుతున్నారు. శక్తికిమించి శ్రమ చేస్తున్నారు. ఈ

ఒక్క మాట

చదువుల కోసమే ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. తమ కోసం తల్లితండ్రులు పడుతున్న కష్టాలు, మరొక పక్క చదువుల ఒత్తిడి తట్టుకోలేక దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఆ మధ్య కేంద్రహోం శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2016 ఒక్క ఏడాదిలో 9వేల 474మంది విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలించారు. 2011 నుండి 2016వరకు 49వేల 229 మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. దేశంలో ప్రతి గంటకు సగటున ఒకవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేర గణాంకాల విభాగం ఇటీవల పార్లమెంట్‌కు నివేదించింది. పరీక్షలఒత్తిడి ప్రధాన కారణంతోపాటు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ప్రేమవ్యవహారాలు లాంటివి కూడా తోడౌతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు దేశ ప్రధాని నరేంద్ర మోడీని సైతం కదిలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని బయటపడాలి అనే విషయాన్ని తెలియజేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా జయించా లనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. ప్రధానే కాదు ఎందరో మేధావులు విద్యార్థులను ఈ ఒత్తిడి నుండి బయట పడేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయినా ఏమాత్రం తగ్గడంలేదు. పోటీ పెరిగేకొద్దీరెట్టింపు స్థాయిలో ఒత్తిడిపెరిగి ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. మరొక పక్క ప్రభుత్వ కళాశాలలో వేలాది అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాత్కాలిక అధ్యాపకులతో నడుస్తున్న కాలేజీలు మరి కొన్ని. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో ఏర్పడిన అవినాభావ సంబంధమోమరేమోకానీ వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ కళాశాలలను ఒకవ్యూహంప్రకారం దెబ్బతీస్తున్నారనే భావనకలిగేలా పరిస్థితి దర్శనం ఇస్తున్నది. ఇంటర్ విద్యాబోధనను, పరీక్షా నిర్వహణ,పర్యవేక్షించాల్సిన ఇంటర్‌బోర్డు నిర్వాకంతో విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రభుత్వ రంగంలో ప్రమాణాలు ఏస్థాయిలో పడిపోతున్నాయో అంతకు రెట్టింపుస్థాయిలో ప్రైవేట్‌రంగం నాణ్యత పెంచినట్లు నమ్మించి కోట్లాదిరూపాయలు సొమ్ము చేసుకుంటున్నాయి. ఇంటర్మీ డియేట్ రెండేళ్లకు పదినుంచి పదిహేను లక్షల రూపాయలకుపైగా వసూలు చేసే యాజమాన్యాలు పుట్టుకొచ్చాయి. ఒక్క ఇంటర్‌స్థాయిలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇరవై వేలకోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నట్లు అనధికార అంచనా. ప్రభుత్వ నిబంధనలను కొన్నిప్రైవేట్ యాజమాన్యాలు పాటించవు. కొన్ని కార్పొరేట్ యాజమాన్యాలు అయితే ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి ఎదిగిపోయాయి. ఏ అధికారి ఎక్కడఉండాలో కొన్నికార్పొరేట్ విద్యాసంస్థలు నిర్దేశిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదేశాలు ఏ సందర్భంలోనూ తమను ఏమీ చేయలేవనే ధీమాకొందరు ప్రైవేట్ యాజమానులకు పెరిగిపోయింది. నిర్దిష్ట మైన ఫీజులు వసూలు చేయాలని, చట్టవిరుద్ధంగా ఏ రూపంలో ఫీజులుపెంచి వసూలు చేస్తే చర్యలు తప్పవని పాలకుల హెచ్చరికలను పట్టించుకునే పరిస్థితుల్లో కొన్ని యాజమాన్యాలు లేవు. కళాశాలలో ఉండాల్సిన క్రీడామైదానాలు,సైన్స్‌ల్యాబ్‌లు, లైబ్రరీలు, మరుగుదొడ్లు సరిపడ వెలుతురు, గాలి ఉండేలా నిబంధనలను రూపొందించారు. వీటిని పాటించేవారికి అనుమతులు ఇవ్వాలన్నారు. కానీ ఎన్నోజూనియర్ కాలేజీలు గాలి, వెలుతురు లేని గదుల్లో నిబంధనలకు వ్యతిరేకంగా లెక్కకుమించి కుక్కుతున్నారు. ఆటస్థలాల సంగతి దేవుడెరుగు. కాలుమోపడానికి ఖాళీస్థలంకూడా లేని కళాశాలలు ఎన్నో ఉన్నాయి. ఇక మరుగు దొడ్లు, మంచినీరు సౌకర్యాలు అంతంతమాత్రమే. రానురాను విద్యావ్యవస్థ ఎంతటి పతనావస్థకు దిగజారిపోతున్నదో జరిగిన, జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. చదువులతల్లి సరస్వతిని నడిబజారులో విక్రయించే ఘోర స్థితికి చేరుకోవడం,చదువే జీవన్మరణ సమ స్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తే హృదయం ద్రవించకతప్పదు. ఏదిఏమైనా తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ చిరుదివ్వెలు అర్ధాంతరంగా ఆగిపోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ●

# సిపిఎస్ పథకం ఎంతవరకు ప్రయోజనకరం!

సి.హెచ్.ప్రతాప్

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సిపిఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీం) విశ్రాంత ఉద్యోగులకు పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణ సంకటం చందాన అవుతోంది. విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఆర్థికంగా తమ ఇతర కుటుంబ సభ్యులపై ఆధారపడకుండా అమలు చేసే పెన్షన్ విధానంలో వారికి మరింత ప్రయోజనం చేకూర్చేవిధంగా సంస్కరణలు చేపట్టం అనేది మంచి చర్య. కానీ అందుకు భిన్నంగా ప్రశాంత జీవనాన్ని మరింత కల్లోలభరితం చేసే మార్పులు చేయడం అనేది అహేతుకం. 2004లో గత ఎన్‌డిఏ ప్రభుత్వం రెగ్యులర్ పెన్షన విధానం స్థానంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం ప్రవేశపెట్టినప్పుడు దేశంలో లక్షలాది విశ్రాంత, రెగ్యులర్ ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతింటాయని ఉద్యోగ సంస్థలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలకు చీమైనా కుట్టినట్లు లేదు. ఉద్యోగుల పెన్షన్ డబ్బును షేర్లలో మదుపు పెట్టే ప్రక్రియను నిర్వహించేందుకు ప్రభుత్వం 2005లో ఒక రెగ్యులేటింగ్ ఆధారిటీని నియమించింది. కార్పొరేట్ సంస్థల షేర్ల విలువలను ప్రభావితం చేసే విధంగా ఈ ఆధారిటీ ఉద్యోగుల పెన్షన్ నిధులను ఈ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి తద్వారా వచ్చే లాభనష్టాలను లెక్కలు వేసి ఆ లాభనష్టాలను ఉద్యోగులపెన్షన్ అకౌంట్‌లోకి బదలీ చేస్తుంది. అందువలన ఉద్యోగుల పెన్షన్ ఖాతాలలోడబ్బు హెచ్చుతగ్గులకు గురవుతూ ఉంటుంది. ప్రశాంతంగా బతకాల్సిన జీవితాలలో ఇదేం టెన్షన్ అని లక్షలాది ఉద్యోగులు వాపోతున్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల తరహాలో ఉద్యోగుల పెన్షన్ సొమ్ము నుండి 8 శాతం స్టాక్ మార్కెట్‌లోకి మళ్లించి అక్కడ వచ్చే లాభనష్టాలను బట్టి ఉద్యోగుల పెన్షన్ నిధిలో మార్పులు చేయడం అనే విధానం విశ్రాంత ఉద్యోగులకు అప్రయోజనకారిగా ఉంది. జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని ఉద్యోగ విరమణ చేసిన అనంతరం వారి శ్రమకు ఫలితంగా శేషజీవితం గౌరవప్రదంగా బతికేందుకు నిర్దేశించిన పెన్షన్ సొమ్మును ఉద్యోగుల అభిప్రాయాలు, అనుమతులతో పనిలేకుండా స్టాక్‌మార్కెట్‌లో పెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదు. ఇది చాలక స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా ప్రభుత్వం పెట్టుబడులకు నష్టంవస్తే ఆ బాధ్యత ఈ విధానంతో ఏ మాత్రం సంబంధంలేని ఉద్యోగులే వహించాల్సిరావడం, సదరు స్కీములో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు ప్రైవేట్‌రంగం ఉద్యోగులను కూడా ఇరికించడం అనే ప్రభుత్వ విధానం పెట్టుబడిదారీ వ్యవస్థకు మద్దతు ఇచ్చేదిగా ఉంది. అన్నిరంగాలలో సంస్కరణలు తెచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఉద్యోగుల సొమ్మును స్టాక్‌మార్కెట్‌లో మదుపు చేయడం ఎంతమాత్రం సమంజసంకాదు. ఉద్యోగులు తమ ఆర్జితంపై స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టుకుంటే అది వారి వ్యక్తిగత విషయం. కానీ ప్రభుత్వం ఇందులో తలదూర్చి వారి సొమ్ముతో ఆటలాడటం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ●

# వృద్ధులు సుదీర్ఘ అనుభవాలకు ఆనవాళ్లు



సుంకవల్లి సత్తిరాజు

బుడిబుడి నడకల ప్రాయం దాటి, వడివడి అడుగులు వేసి అక్షరాల బాటపట్టిన బాల్యంలో అమాయకత్వం ఉట్టిపడుతుంది. ఆటపాటలతో అలరించే బాల్యం కొన్నేళ్లు కొనసాగి, అదృశ్యమై యవ్వన దశ ప్రాప్తిస్తుంది. యవ్వనం మానసిక భావోద్వేగాలతో కూడుకున్న అత్యంత విలువైన దశ. ఉన్నత విద్యలు, ఉపాధి కోసం పోరాటాలు, ప్రేమలు, పెళ్లిళ్లు, ఆతర్వాత పిల్లలతో యవ్వన దశ ముగుస్తుంది. పిల్లలను పెంచి విద్యాబుద్ధులు నేర్పి, వారికి పెళ్లిళ్లు చేసి, కుటుంబ బాధ్యలతో జుట్టు నెరసి మధ్య వయస్కులుగా మారి అనేక కష్టనష్టాల కోర్చి, అన్ని బాధ్యతలు నెరవేర్చి, విశ్రాంతి తీసుకునే తరుణం ఆసన్నమవుతుంది. అదే 'వృద్ధాప్యం'. అదే జీవిత చరమాంకం. సాఫీగా, ప్రశాంతంగా సాగవలసిన వృద్ధాప్యం కూడా నేడు అనేక అలజడులకు, ఆటుపోట్లకు గురవుతున్న నేపథ్యాన్ని విశ్లేషించాలి. కుటుంబంలో విలువలు క్షీణించడం, సంబంధాలు విచ్ఛిన్నం కావడం, మానవత్వం లోపించడం వంటి ఆధునిక నాగరికతా విశృంఖల ప్రవాహంలో వృద్ధులను గౌరవించే వ్యవస్థ ఛిద్రమైపోతున్నది. ప్రేమానురాగాలు పెంపకాలతో, పంపకాలతో అంతరించిపోతున్నాయి. బంధాలమధ్య అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయి. అనారోగ్యంతో ఒకవైపు, ఆర్థిక సమస్యలతో మరోవైపు, ఎవరూ పట్టించుకునే వారు లేక దిక్కూమొక్కూ లేని పరిస్థితుల మధ్య వృద్ధాప్యం ఒకశాపంగా పరిణమిస్తున్నది. అన్నీ తామై ఆలనా పాలనా చూసి, విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులను చేసి, తమ కాలిలో ముల్లు దిగితే, తమకంట్లో దూలం దిగబడినట్టు కన్నీరు కార్చిన కళ్లల్లో కఠిన,కర్కశ హృదయాల నిర్దాక్షిణ్యం వలన వృద్ధాప్యంలో రక్తధారలు ప్రవహిస్తున్నాయి. ఎంతో మంది అవసానదశలో అగచాట్లు పడుతున్నారు. స్వేదం చిందించిన శరీరం ఛిద్రమైపోతున్నది. భద్రత కల్పించిన చేతులు భగవంతుడిని వేడుకుంటున్నాయి. ఆపన్నహస్తాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఎవరో వస్తారని, ఏదోఉద్ధరిస్తారని ఎదురు చూసిన కళ్లు కాయలు కాస్తున్నాయి. అవసాన దశలో ఆప్యాయతలు కరవై, అంతిమ ఘడియల కోసం ఎదురుచూస్తున్న వారెందరో చివరికి అనాథలుగా బతుకు చాలిస్తున్నారు. దహన సంస్కారాలు చేసేవారు లేక కుళ్లిన శవాలై ఎక్కడో తేలియాడుతున్నాయి. గతకాలంలో చేసిన త్యాగాలు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయి. కేవలం జ్ఞాపకంగా మిగిలి బాధిస్తున్నాయి. బరువెక్కిన హృదయాల్నీ మౌనంగా రోదిస్తున్నాయి. బతుకంతా త్యాగాలు చేసి, అవసాన దశలో అగచాట్లు పడుతున్న వారెందరో మానసిక క్షోభతో మరణిస్తున్నారు. ఏమిటీ దురవస్థ? ఎందుకీ వివక్ష? చిందించిన చెమటకు, శ్రమించిన కాయానికి, ప్రేమను పంచిన హృదయాలకు ఎందుకీ శిక్ష? వృద్ధాప్యం ఎందుకిలా విషమ సమస్యగా మారింది. ఏమిటీ కర్మ? ఎవరు చేసిన పాపానికి ఎందుకీ శిక్ష? ఎందుకు వార్ధక్యం విలపిస్తున్నది? ఎందుకు వృద్ధాప్యం అనాథ శరణాలయాల చుట్టూ పరిభ్రమిస్తున్నది? నిజాయితీ, నిలకడ, విలువలు, వివేకం లోపించిన సమాజంలో జరుగుతున్న ఈ దుర్మార్గపు సంస్కృతికి అంతం లేదా?




అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

వయసుడిగిన దశలో అనాథలుగా, రోడ్లపైకి విసిరి వేయబడుతున్న వారెందో నిత్యం మనకు తారసపడుతున్నారు. వెలుగు నింపిన జీవితాలు ఎందుకిలా చీకటి పాలవుతున్నాయి? భిక్షాటన చేస్తూ, జీవించవలసిన పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? వార్ధక్య దశలో అనాథలుగా బతుకీడ్చడంలో కుటుంబాల పాత్ర ఎంత? సమాజం పాత్ర ఎంత? ఇంటా బయటా అన్యాయంగా బలైనవారు స్థాయి అనే పేరుతో ఈ సమాజం చేత తిరస్కరింపబడి, దూరంగా ఆవలికి గెంటి వేయబడుతున్న వారి విలాపం ఎవరికి శాపంలా మారుతున్నది? దీనికి శిక్షఏమిటి? ఎన్నో కారణాలు జీవిత అవసాన దశను అస్తవ్యస్తంచేస్తున్నాయి. ఉన్నత చదువుల పేరుతోనో, ఉద్యోగాల పేరుతోనో, వేరు కాపురాల పేరుతోనో కని పెంచిన పిల్లలు అవసానదశలో తల్లిదండ్రులను దూరం పెట్టడం, వృద్ధాశ్రమాల్లో చేర్పించడం జరుగుతున్నది. మరికొంత మంది తమ స్థాయికి తగరన్నట్టుగా వృద్ధాప్యమని చూడకుండా నిర్దాక్షిణ్యంగా వదిలేయడం అమానుషత్వానికి పరాకాష్ఠ. వృద్ధాప్యం అంటే శాపం కారాదు. వృద్ధాప్యమంటే సుదీర్ఘ జీవితకాల అనుభవాల సారాంశం. తాతలు, తండ్రులు, కొడుకులు, కూతుళ్లు మనవలు,మనవరాళ్లు, ఇలా తమ జీవితాన్నే కాకుండా కడదాకా బతికుంటే నాలుగైదు తరాల జీవిత అనుభవాలను స్పృశించగలరు. తరాల మధ్య అంతరాలను, ఆ తరాల అంతరంగాన్ని మదించి,జీవిత సారాంశాన్ని ఒడిసిపట్టి రాబోవు తరాలకు తమ అనుభవాలను అందించే నిజమైనకుటుంబ వారసత్వ సంపదకు నిదర్శనం 'వృద్ధతరం'. అలాంటి వృద్ధతరం పలు కారణాలవలన అనేక అవమానాలకు గురి కావలసివస్తున్నది. ధనిక,పేద, అనే తారతమ్యం లేదు. కులం, మతం అనే బేధంలేదు. అందరిదీ ఒకటే ఆవేదన. అదే వృద్ధాప్యం కలిగించిన వైపరీత్యం. కోట్లు గడించినా అవసాన దశలో ఆదరించేవారు కరవై, అనారోగ్యంతో అవయవాలు చెడి, మంచంపై నరకయాతన పడుతూ, కనికరించమని చావును బతిమాలాడుతూ, కన్నీరు మున్నీరై విలపిస్తూ,అందరూ ఉన్నా అనాథల్లా జీవశ్ఛవాల్లా బతుకీడుస్తున్న వృద్ధుల కష్టాలు వర్ణింపనలవికాదు. వయోభారం వలన సంభవిస్తున్న అనారోగ్య కారణాలతో చికిత్సకు నోచుకోక మరణిస్తున్న వారు కొందరైతే, కనిపెంచిన వారిమమకారానికి నోచుకోక, ఈసడింపులకు, నిర్లక్ష్యానికి, అమానుషత్వానికి ఆవేదనతో ఆగిపోతున్న గుండెలెన్నో! వృద్ధుల మనోగతం అవగతం చేసుకోలేకపోతున్నాం. కొన్నాళ్లకు మనదీ అదే గతి అని అవగాహన చేసుకోలేక, వ్యక్తిత్వం, సంస్కారం నశించి, మానవత్వం కోల్పోయి, మానసికంగా పతనమై వృద్ధుల ఆవేదనకు, మానసిక క్షోభకు కారణం కావడం అత్యంత హేయం. మానసికంగా కుమిలిపోతూ, నిరాశానిస్పృహలతో, శూన్యంలోకి చూస్తూ అంతిమ క్షణాలను అతి దుర్భరంగా గడుపుతూ అనాథలుగా మరణిస్తున్న వృద్ధుల జీవిత కథలను లోతుగా విశ్లేషణ చేయాలి. వృద్ధులకు ఎదురవుతున్న పరిస్థితులను ఎలా అధిగమించాలి? వృద్ధులను ఎలా సంరక్షించాలి అనే ఆలోచన చేయాలి. ఇలాంటి ఆలోచనల నుండి ఉద్భవించినదే 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం'. వృద్ధుల సంక్షేమంకోసం, వారు ఎదుర్కొంటున్న సాధకబాధకాల గురించి ఐక్యరాజ్యసమితి అనేక తీర్మానాలు ఆమోదించి ప్రపంచ దేశాలకు పంపించింది. వృద్ధులకు సంబంధించిన అంతర్జాతీయ సమావేశం 1984లో ఆస్ట్రియా రాజధాని వియన్నాలో జరిగింది. తర్వాత జరిగిన అనేక సమావేశాల అనంతరం వృద్ధులను గౌరవించాలనే సదుద్దేశ్యంతో ప్రతీయేటాఅక్టోబర్ 1వ తేదీన 'అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం' జరుపుతున్నారు. అంతర్జాతీయ సమాజం వృద్ధులసంరక్షణ కోసం విశేషకృషి చేయాలి. ప్రభుత్వాలు వృద్ధులకు అన్నివిధాలా అండగా నిలవాలి. ప్రభుత్వాలే వృద్ధాశ్రమాలను నిర్మించి, అనాథలుగా మారి విలపిస్తున్న వృద్ధులకు ప్రశాంతంగా జీవించే పరిస్థితులు కల్పించాలి. ●



తూర్పుగోదావరి
కాకినాడ. కోనసీమ.
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# శ్రీ పీఠంలో శ్రీ కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనం



కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): మండలం రమణయ్యపేట శ్రీ పీఠంలో శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారు శ్రీ కనకదుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజ లో పాల్గొన్నారు. ఉజ్జయిని నుండి వచ్చిన వేద పండితులచే శత చండీ యాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం శాంతికర కళ్యాణం జరిగింది. శనివారం అమ్మవారు గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# బాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో పూజలను అందుకొన్న దుర్గాదేవి




రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా శుక్రవారం ఐదో రోజున బాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో అలంకారంతో భక్తులు దుర్గాదేవికి పూజలను చేశారు. జడ్డంగి దుర్గాదేవి ఆలయంలో కుంకుమ పూజ, దీప, దూప, నైవేద్యాలతో బాటు అష్టోత్తర, సహస్ర నామాలతో అమ్మవారికి పూజలను పండితులు జలసూత్రం సాంబశివరావు నిర్వహించారు. మహిళలు భజనలను చేశారు. మండలంలో గల వైకుంఠపురం, చేరుకుంపాలెం, ఏ.బి.కాలనీ, చికిలింత, వట్టిగడ్డ, తంటికొండ, దూసరపాము, లబ్బర్తి, రాజవొమ్మంగి, గింజర్తి, ఊర్లకులపాడుతో బాటు వివిధ గ్రామాల్లో దుర్గాదేవి ఆలయాల్లో దేవినవరాత్రులు పూజలు , భజనలను భక్తులు నిర్వహిస్తున్నారు.

# అమ్మవార్లకు కుంకుమ పూజలు..
# పోటెత్తిన మహిళా భక్తులు



అంబాజీపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : దేవి శర్నవరాత్రుల్లో భాగంగా అంబాజీపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న అమ్మవార్ల ఆలయాల వద్ద పెద్ద ఎత్తున మహిళా భక్తులు శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. మాచవరం గ్రామ దేవతలు ఇటికాలమ్మ, మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోను కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. వేద పండితులు సుసర్ల కళ్యాణ్ శర్మ వేదమంత్రోచ్చారణ నడుమ జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులతో పాటు పలువురు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజ మందిరమును వివిధ రకాల పండ్ల తో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కామిశెట్టి సాయిబాబు ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పూజలో పాల్గొన్న భక్తులతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీ వీణా శ్యామలాంబ సమేత చంద్రశేఖర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మావారిని చంద్రప్రభ వాహనంపై గ్రావోత్సవం నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దవీధిలో ఉన్న భేతాళ స్వామి ఆలయంలోను శ్రీవిజయ భేతాళుడికి, మాచవరం పక్షుల రావిచెట్టు వద్ద శ్రీరాంనగర్లోను, పశువుల సంత మార్కెట్ ఆవరణలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం




యానాం సెప్టెంబర్ 30, ప్రభాత వార్త :యానం నియోజవర్గం యానం జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం మరియు మాదక ద్రవ్యాల నివారణ. మదర్ తెరిస్సా ఇన్స్టిట్యూట్ కళాశాలలో కళాశాల ఇన్చార్జి కనకాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి నుండి వచ్చిన డాక్టర్ ప్రమీల తమిళ వన్నన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు విద్యార్థులు ఆరోగ్యం పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి యువత చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లిదండ్రుల పాత్ర ఏమిటి అనేదానిపై ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి కనకాల శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వాడకం ఒక ప్రమాదకరమైన వ్యాసనం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ప్రకాష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో సర్వేయర్ నాగేశ్వరరావు

**- రైతు నుంచి రూప్ 10,000 లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం**



గండేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: ఏసీబీ వలలో ఓ సర్వేయర్ చిక్కారు. రైతు వద్ద నుంచి లంచం 10,000 తీసుకుంటుండగా ఏసీబీ వలలో పడ్డారు. పెద్దాపురం మండలం కాండ్రకోట గ్రామంలో శెట్టి నూకరాజు అనే రైతుకు చెందిన పది ఎకరాల నాలుగు సెంట్లు పొలానికి చెందిన సర్వే చేసే విషయంపై సర్వేయర్ నాగేశ్వరరావు సర్వే చేస్తున్నారు. అయితే ఆ భూమికి చెందిన రైతు వద్ద నుంచి రూ 10,000 సర్వేయర్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు . రైతు వద్ద నుంచి ఆ పది వేలు లంచంగా తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు విలేజ్ సర్వేయర్ నాగేశ్వరరావును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు టోల్ ఫ్రీ నెంబర్ 1 4 4 0 0 ద్వారా తమకు ఫిర్యాదు అందిందని తెలిపారు. తమ సిబ్బంది కాండ్రకోట సచివాలయం వద్ద నిగా వేసి ఉండగా రైతు నుంచి డబ్బులు తీసుకున్న సమయంలో వెంటనే పట్టుకున్నట్లు ఏసీపీ అడిషనల్ ఎస్పీ సౌజన్య వెల్లడించారు.

# మహాలక్ష్మి గా దర్శనమిచ్చిన విజయ కనకదుర్గ
# నగదుతో అమ్మవారి అలంకరణ




శంఖవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న విజయ కనకదుర్గ ఆలయంలో శరన్నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఐదో రోజు అమ్మవారు లక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు ఆలయ పురోహితులు ద్వివేదుల నాని అమ్మవారిని సుందరంగా అలంకరించారు లక్ష్మీదేవి అవతారం కావడంతో కరెన్సీ నోట్లతో అలంకారం చేపట్టారు ఆలయ నిర్వహకులు గౌతు అర్జుబాబు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం గ్రామాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది ఎంత పరమ పవిత్రంగా నిర్వహించే ఉత్సవాల వల్ల భక్తుల్లో ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు మరింతగా పెరుగుతాయని తెలిపారు నిత్యం వివిధ రూపాల్లో దర్శనం ఇవ్వడంతో పాటు ప్రతి ఒక్కరికి మంచి జరిగే విధంగా చూడటవే అమ్మవారి మహిమ గా పేర్కొన్నారు ఏడో తేదీన అమ్మవారు ఆలయావరణంలో భారీ అన్నదానం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు శుక్రవారం మహాలక్ష్మీదే వి అవతారం కావడంతో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేపట్టి అమ్మవారిని దర్శించుకున్నారు సాయంత్రం ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాయి పెద్దకాపు ఓరుగంటి రాధాకృష్ణ ఓరుగంటి బుజ్జి సత్యప్రసాద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# వలసపాకల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం..
## పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు



కాకినాడ రూరల్, సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): కాకినాడ రూరల్ మండలం వలసపాకల గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున జన సమూహంతోఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా అడుగడుగునా హారతి నీరాజనాలతో ఎమ్మెల్యే కన్నబాబుకు స్వాగతం పలికారు. ముందుగా కనకదుర్గ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీలోకి వచ్చిన నందిపాటి పల్లయ్య స్వగృహానికి కి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం వలస పాకల రామాలయం వద్ద నుండి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరు పై ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను ప్రజల వద్ద నుండి తీసుకుని ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి పరిష్కారం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలుపై ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్ములను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో వేయడం పట్ల మహిళా లోకం నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. వలసపాకల గ్రామంలో ప్రధాన సమస్యలను తీర్చేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఇంటి దగ్గరే ఉండి సచివాలయ ఉద్యోగుల ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను పొందుతున్నట్లు వృద్ధ మహిళలు తెలపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటీర్, సచివాలయ వ్యవస్థలు ప్రజల అవసరాలను తెలుసుకొని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు అందించి పేద ప్రజలు నిత్యవసర సరుకులు నిమిత్తం తమ తమ కూలి పనులు మాని రోజులు తిరగకుండా ఇంటి వద్దకే రేషన్ అందించిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. వలస పాకల గ్రామంలో ఇంటి పట్టాల నిమిత్తం కేటాయించిన భూములను త్వరలోనే సమస్యలను తొలగించి పట్టాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి జమ్మలమడక నాగమణి , రామశర్మ, నే మం సర్పంచ్ చిన్న, వడ్డీ మణికుమార్, కృష్ణంరాజు, రమణ, పంచాయతీ కార్యదర్శి అహ్మద్ ఉన్నిసా బిబీ, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బయో మెడికల్ వ్యర్థాలతో పొంచి ఉన్న ముప్పు..



కాకినాడ , సెప్టెంబర్.. 30, (ప్రభాతవార్త): బయో కెమికల్ వ్యర్థాలతో ప్రమాదాలు పొంచి ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తుంటారు.. ఇవి బయట పారేయటం, లేక సాధరణ పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వటం నిబంధనలకు విరుద్ధం కూడా.. అయితే తాము పెద్ద స్థాయిలో ఉన్నాం.. మమ్మల్ని ఎవరు అడుగుతారనే దీమానో లేక పంచాయతీ అధికారులకు మామూళు ఇస్తున్నమనే భరోసా నో తెలియదు కానీ ఓ ఆసుపత్రి నిర్లక్ష్య ధోరణి వల్ల అన్నెం పుణ్యం ఎరుగని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు బలి అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తున్న ఈనిర్లక్ష్యానికి సంబంధించి వివరాల్లోకి వెళితే కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ పరిధిలో రెండు కార్పోరేట్ హాస్పిటల్స్ ఉన్నాయి. వీటినుంచి హాస్పిటల్ ఉపయోగించిన సూదులు, పైపులు, ఇతర వైద్యంలో ఉపయోగించే కాటన్ తదితర వ్యర్థాలు చాలా జాగ్రత్తగా వాటిని బయో కెమికల్ వ్యర్థాలు సేకరించే వారికి ఇవ్వాలి ఇవి దాదాపు హానికర వ్యర్థాలతో సమానం అయితే రూరల్ మండలంలో గల ఈ రెండు హాస్పిటల్స్ నుంచి సాధరణ పారిశుద్ధ్య కార్మికులు ఉపయోగించే టాక్టర్ కు కవర్లలో పెట్టి ఇచ్చేస్తున్నారు..సదరు కవర్లలో హానికర వ్యర్థాలు ఉన్నాయనే సంగతి పాపం ఆ పారిశుద్ధ్య కార్మికులకు తెలియక ఎటువంటి రక్షణ కవచాలు లేకుండా నేరుగా చేతులతో పట్టుకునే డంపింగ్ యార్డు నందు వేస్తున్నారు. గతంలో కూడా ఈ హాస్పిటల్ పై పలు ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీ అధికారులు సైతం హానికర వ్యర్థాలు తమ వాహనాలను ఇవ్వద్దనీ చెప్పినట్టు సమాచారం. అయితే పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులతో సాన్నిహిత్యం ఉన్న హాస్పిటల్ యాజమాన్యం పంచాయతీ పారిశుద్ధ్య విభాగం మాట పెడచెవిన పెట్టి యధావిధిగా హానికర వ్యర్థాలు ఇచ్చేయటం కనిపిస్తోంది. మెడికల్ మేనేజ్మెంట్ సిస్టమ్ ప్రకారం వాతావరణం కాలుష్యం, ఇతర హానికర వ్యర్థాలు హాస్పిటల్స్ నిర్వహించే వారు ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు వదలటం, సాధారణ పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వటం చాలా ప్రమాదకర చర్య.. అయితే హాస్పిటల్ యాజమాన్యం పలుకుబడి కల్గిన వ్యక్తుల వలన పారిశుద్ధ్య కార్మికులు సదరు హానికర వ్యర్థాలు తీసుకోవటం జరుగుతుందని, రమణయ్యపేట పంచాయతీ పరిధిలో ఒక పారిశుద్ధ్య కార్మికుడు వాపోయాడు. తాము ప్రమాద కరమైన సూదులు గుచ్చుకుని తమకు హానీ జరగితే తామును ఏవరు రక్షిస్తారనీ విచారం వ్యక్తం చేసాడు. అయితే సాదరణ ప్రజలు సైతం సంచరించే చోటనే ఈ వ్యర్థాలను వేసేయటం వలన వాటిని నిప్పు పెట్టడం వలన ఒకొక్కసారి రసాయనిక వాసనలు సైతం తమను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయనీ రమణయ్యపేట డంపింగ్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి తెలిపాడు. సాధారణంగా డంపింగ్ ప్రాంతంలో సేకరించిన చెత్తను వివిధ బాగాలుగా విడతీసి వేరు చేస్తారు. ఇక్కడ డంపింగ్ యార్డులో డ్యూటీ చేసే పారిశుద్ధ్య కార్మికులు తమకు ఎదొక ప్రమాదం సంభవిస్తుందనీ, ఉద్యోగం చేయాలంటే ప్రాణాలు పణంగా పెట్టవలసి వస్తుందనీ, బయో మెడికల్ వ్యర్థాలను బయటకు ఇస్తున్న హాస్పిటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న చత్తీస్గఢ్ మంత్రి కవాచీ హరీష్ లక్ష్మణ్

కోరుకొండ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త) స్వయంభు శ్రీ కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని చత్తీస్గఢ్ ఇండస్ట్రియల్, ఎక్సైజ్ మంత్రివర్యులు కవాచీ హరీష్ లక్ష్మణ్ శుక్రవారం దర్శించుకున్నారు. దిగువనున్న ఆలయంలో నరసింహస్వామి దర్శించుకుని అనంతరం కొండపై వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ సిబ్బంది రవి స్వామివారి చిత్రపటాన్నిఆయనకు అందజేశారు. ఆయనకు స్థానికపోలీసులుబందోబస్తు నిర్వహించారు.



# భవాని భక్తులు పాదయాత్ర

గండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): మండలంలోని గండేపల్లి గ్రామంలో నుంచి శుక్రవారం భవానీలు పాదయాత్రగా ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు . గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం గ్రామానికి చెందిన భక్తులు పాదయాత్రగా బయలుదేరారు . వారికి గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు . ఈ యాత్ర ఐదు రోజుల పాటు సాగుతుందని భక్తులు తెలిపారు.



# రోడ్డు ప్రమాదంలో భవాని భక్తుడు మృతి
## -శోకసంద్రంలో మల్లేపల్లి

గండేపల్లి సెప్టెంబర్ 30(ప్రభాతవార్త): గండేపల్లి మండలం మురారి జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో భవాని భక్తుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లేపల్లి గ్రామానికి చెందిన సుమారు16 మంది భవాని భక్తులు శుక్రవారం తెల్లవారుజామున కాలి నడకన విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనార్థానికై బయలుదేరారు. భవానీ లు మురారి పోలవరం కాలువ దాటిన తరువాత జగ్గంపేట నుంచి రాజమండ్రి వైపు వేగంగా వెళుతున్న కారు నడిచి వెళుతున్న భక్తులపై వెనుక నుండి దూసుకెళ్లడంతో మారోజు మంగరాజు (32) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన రామకుర్తి దుర్గ అనే మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-శోక సముద్రంలో మల్లేపల్లి యువత**

అందరినీ ఆప్యాయంగా పలకరించే మంగరాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడనే వార్త తెలిసిన వెంటనే మల్లేపల్లి లో విషాదఛాయలు అలుముకున్నాయి.దీంతో గ్రామం శోక సముద్రంలోమునిగింది. తోటి స్నేహితులు భవాని మాలల్లో ఉండటంతో తమ స్నేహితుడిని ఆఖరి చూపు చూసేందుకు లేకుండా పోయిందని విలపించిన తీరు చూపరులను కంటే తడి పెట్టించింది.



# ఉచిత బియ్యం పంపిణీ మరో మూడు నెలలు పొడిగింపుపై వీరన్న చౌదరి హర్షం

కోరుకొండ సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త)పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న బియ్యం పంపిణీ విధానాన్ని మరో మూడు నెలలు పొడిగించడం పట్ల భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిలర్ నీరుకొండ వీరన్న చౌదరి ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,భారతీయ జనతా పార్టీ పేద ప్రజలకు మరో మూడు నెలల పాటు బియ్యం పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారు లందరికీ ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తుందని వీరన్న చౌదరి అన్నారు. ఈ పథకం కరోనా మొదటి దశలో ప్రారంభించడం జరిగిందనిఅయితే ఈ పథకం ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని 2022 డిసెంబరు వరకూ పెంచడం శుభపరిణామమని వీరన్న చౌదరి ఆనందం వ్యక్తం చేశారు.మరో మూడు మాసాలు కేంద్రప్రభుత్వం పేదలకు ఉచిత బియ్యం పెంపుపట్ల బిజెపి స్టేట్ కౌన్సిలర్ వీరన్న చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం మరో మూడు నెలల పాటు ఈ స్కీం అందుబాటులో ఉండనుందన్నారు. మరో మూడు నెలల పాటు ఉచిత రేషన్ పొందవచ్చునని దీనివల్ల కేంద్రంపై 40 వేల కోట్ల భారం పడనుందన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ పొడిగింపు వల్ల సుమారు 80 కోట్ల మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతుందనకేంద్ర ప్రభుత్వం కరోనా వైరస్ లాక్ డౌన్ నేపథ్యంలో ఈ స్కీమును తీసుకువచ్చిందన్నారు. ఈ స్కీమ్ కింద రేషన్ కార్డు కలిగిన వారికి ఉచితంగా ఐదు కేజీల బియ్యం ఇస్తున్నారని రేషన్ కార్డులో నలుగురు ఉంటే వారికి ఉచితంగా 20 కేజీలు బియ్యాన్ని రేషన్ డిపోల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద ప్రయోజనం పొందే వారందరికీ ఈ బెనిఫిట్ లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రేషన్ సరుకులకు ఈ ఉచిత బియ్యం అదనంగా తీస్తున్నది గుర్తించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు ఈస్కీమ్ గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకొందని వీరన్న చౌదరి తెలిపారు.



# శ్రీలలిత త్రిపుర సుందరిగాదుర్గమ్మ దర్శనం

గండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త): దేవీ నవరాత్రులను పురస్కరించుకుని ఐదవ రోజైనా శుక్రవారం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామ శివారున కనకదుర్గమ్మ శ్రీ లలిత త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ పురోహితులు వైష్ణవదాసు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తమటం ప్రసన్న, రావిపాటి రవికుమార్, ఇనకోటి బుజ్జి, సత్తిబాబు, బుజ్జి గంగబాబు, భక్తులు పాల్గొన్నారు.



# మదేరువాగులో కొట్టుకుపోయిన బైక్ లభ్యం



రాజవొమ్మంగి, సెప్టెంబరు 30, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలం లబ్బర్తి.. అనంతగిరి గ్రామాల మధ్య ఉన్న మదేరు వాగును 29 తేదీ సాయంత్రం మోటార్ బైక్ తో వచ్చే ప్రయత్నం లో వాగు ప్రవాహానికి బైక్ కొట్టుకుపోవడం జరిగింది. ముంజవరం నుండి లబ్బర్తి స్వగ్రామానికి బైక్ పై వస్తుండగా ఈప్రమాదం జరిగింది. బైక్ ను శుక్రవారం వాగు నుండి బయటకు స్థానికులు తాళ్ళ సహాయంతో తీశారు. ప్రమాదంలో ఏ విధమైన నష్టం జరుగలేదని సమాచారం..

# దళిత యువకుడికి జనసేన ఆర్థిక సహాయం



అమలాపురం, సెప్టెంబరు30,ప్రభాతవార్త : అనారోగ్యం పాలైన సన్నవిల్లి కి చెందిన సురేష్ అనే దళిత యువకుడికి జనసైనికులు ఆర్థిక సహాయం చేశారు.స్థానిక జనసైనికులు సమకూర్చిన పది వేలు రూపాయలు నియోజకవర్గ ఇంఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు మరియు నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సేవాతత్వ గుణం ప్రతీ జనసైనికుడు ఆదర్శంగా తీసుకుని ఆపదలోవున్న వారికీ అన్నివిధాలా ఆదుకుంటున్నారని సేవాకార్యక్రమాలు చేయడంలో జానసైనికులు అందరికంటే ముందుంటారని రాజబాబు జనసైనికులను కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు ,సీనియర్ నాయకులు ఆకుల సూర్యనారాయణ మూర్తి ,చిక్కం సూర్యమోహన్ ,వీరమహిళ గనిశెట్టి లలిత, నాయకులు నిమ్మకాయల మను,నిమ్మకాయల చిరంజీవి ,తాళ్ల రవి, గనిశెట్టి వీరేంద్ర ,గనిశెట్టి వీరాస్వామి ,జనుపల్లి శివాజీ,చిక్కం దుర్గారావు, గంటా వాసు,తొత్తరమూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకు పాదయాత్రగా భవానీ భక్తులు



గండేపల్లి సెప్టెంబర్ 30(ప్రభాతవార్త): కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారి గా ప్రసిద్ధి చెందిన విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భవాని దీక్ష మాలతో భక్తులు మల్లేపల్లి నుండి పాదయాత్రగా బయలుదేరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భవానీలు పాదయాత్రగా వెళ్లారు.

# మండలంలో 62 శాతం ఓట్లకు ఆధార్ నమోదు పూర్తి



రౌతులపూడి, సెప్టెంబర్ 30( ప్రభాతవార్త ): మండలంలో 62 శాతం ఓట్లకు ఆధార్ సంఖ్య నమోదు పూర్తయిందని తాసిల్దార్ ఎల్. శివకుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో కాకినాడ జిల్లాలో రౌతులపూడి మండలం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బోగస్ ఓట్ల తొలగింపుకు ఆధార్ నమోదు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఓటుకు ఆధార్ నమోదు చేయించుకోని వారెవరైనా ఉంటే వీఆర్వోలను సంప్రదించి సహకరించాలన్నారు. స్వచ్ఛందంగా ఓటర్లు ముందుకు రావాలన్నారు.

## పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం



కొత్తపేట సెప్టెంబర్ 30 (ప్రభాత వార్త): ముక్కామల ప్రధాన పంట కాలువ లో శుక్రవారం గుర్తుతెలియని 40 సంవత్సరాలు పైబడిన పురుషుని మృతదేహం లభ్యమైనట్లు కొత్తపేట ఎస్సై వి.మణికుమార్ తెలిపారు. మండల పరిధిలోని కండ్రిగ రేవు పంట కాలువలో మృతదేహాన్ని గుర్తించారు. బొబ్బర్లంక నుంచి అమలాపురం వెళ్ళు పంట కాలువలో కొట్టుకువచ్చినట్లు చెప్పారు. ఎడమ కాలు బోధ కాలు,నిక్కరు,పొడుగు చేతుల చొక్కా వేసుకున్నాడన్నారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు ఎస్సై,కొత్తపేట 9440904842 సెల్ నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై మణి కుమార్ విజ్ఞప్తి చేశారు.

# సిబ్బంది హాజరు లేకపోతే జీతం నిలుపుదల చేయండి



రౌతులపూడి, సెప్టెంబర్ 30( ప్రభాతవార్త ): గ్రామ సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటలు, మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటలు, సాయంత్రం ఐదు గంటలకు హాజరు లేకపోతే జీతం నిలుపుదల చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎండిఓ ఎం గోవిందు శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. అంతేకాకుండా సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్స్ చేయాలన్నారు. మూడు పూటలా సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా నమోదు కావాలని ఉత్తరవుల్లో పేర్కొన్నారు. మండలంలోని గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బయోమెట్రిక్ హాజరు మూడు పూటల నమోదు ఉండటం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో మౌఖిక ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ ఉత్తర్వులను పంచాయతీ కార్యదర్శులు సిబ్బందికి అందజేసి విధిగా అమలు చేయాలన్నారు.

# ప్రజలు కోరిన ఉపాధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి...అల్లూరి జిల్లా డ్వామా పి.డి రమేష్ రామన్

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ఉపాధి హామీ పథక పనులకు గుర్తింపు గ్రామసభలో ప్రజలు కోరిన పనులకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని అల్లూరి జిల్లా డ్వామా పి.డి ఏన్. రమేష్ రామన్ అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి ఉపాధిహామీ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కోసు.బాపన్నదొర అధ్యక్షతన ఉపాధిహామీ సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్, సర్వేయర్లు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా డ్వామా పి.డి రమేష్ రామన్ మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున నిర్వహించే గ్రామసభకు పంచాయితీలో మూడు వంతుల జనాభా హాజరు కావాలన్నారు. ఆ గ్రామసభలో గతంలో చేసిన పనులు, ఇప్పుడు చేస్తున్న పనులపై చెప్పాలన్నారు. ఈ సభకు ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కమ్యూనిటీ పనులపై దృష్టి సారించాలని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయితీలో 20 పనులను తక్కువ ఖర్చుతో ఎస్టిమేషన్లు వేసి ప్రారంభించాలన్నారు. ప్రైవేట్ భూముల్లో భూమి యజమాని అంగీకారం లేకుండా పనులు చేయవద్దని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. అక్టోబర్ 30 తేదీ లోపు పాతపనులను పరిశీలించి పూర్తి చేయించాలన్నారు. నవంబర్ 13వ తేదీ లోపు క్షేత్రస్థాయి గుర్తించిన ఉపాధిపనులకు అభ్యంతరాలు లేకుండా చూసి, 15 తేదీ లేబర్ బడ్జెట్ ఆమోదం తీసుకుని మండలపరిషత్ కు పంపితే అక్కడి నుండి జిల్లా పరిషత్ కు వెళ్ళి, తదుపరి జిల్లా కలెక్టర్ అనుమతితో పనులు ఆమోదం వస్తుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు 7,500 పనిదినాలు కల్పించకపోతే మేట్ గా మార్పు జరుగుతుందన్నారు. ప్రతీ ఉపాధిహామీ వేతన దారునికి రోజుకు రూ.257 దినసరి వేతనం వచ్చేలా పని కల్పనతో పాటు,100 రోజులు పూర్తి చేయించాలనే ముఖ్యమంత్రి ఆశయాన్ని నెరవేర్చడానికి కృషిచేయాలని అన్నారు. రాజవొమ్మంగి మండలంలో ,9 వేల పని దినాలను 9,600 జాబ్ కార్డు దారులకు కల్పించినట్లు లెక్కలు చెబుతున్నా, పనికి తగ్గ దినసరి వేతనం లేదన్నారు. అమృత్ సరోవర్లో చెరువుల త్రవ్వకాలకు అనుమతికి ఆయుకట్టు దారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఎంపీడీఓ బాపన్నదొర మాట్లాడుతూ గ్రామసభ ఫోటోలు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు.డి.పి.టి మేనేజర్ రాజానరేష్ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులకు వేతన దారులు మూలం అయితే పునాది ఫీల్డ్ అసిస్టెంట్లు అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాపన్నదొర, ఎపిఓ నాగరాజు, డి.బి.టి మేనేజర్ రాజానరేష్, వి.రఘు,ఉదయ్ మోషియా, జే.ఇ శ్రీనివాస్ రెడ్డి, టి.ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## గోకవరం మండల సమస్యలు జిల్లా అధికారుల, మంత్రుల దృష్టికి జిల్లా కమిటీలో గోకవరం మండల ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు



గోకవరం, సెప్టెంబర్ 30. ప్రభాత.వార్త : కాకినాడలో జరిగిన దిశా జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో గోకవరం మండల ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడారు.. గోకవరం మండల సమస్యలు ప్రస్తావించారు.. శుక్రవారం కాకినాడలో జిల్లా సమన్వయ సమావేశం జరిగింది.. ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, మంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సమావేశంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ, జగనన్న ఇళ్ల కాలనీకి సంబంధించిన ఎనిమిది రైతులకు డబ్బులు ఇవ్వాలని, వాటిని ఇస్తే ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ వెంటనే జరుగుతుందని వివరించారు..ప్రజల ఇళ్ల స్థలాలు విషయం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు అవసరం ఉందని, కొత్త స్తంభాలు వేయటం వల్ల విద్యుత్ సమస్యలు ఉండవని తెలిపారు.. గోకవరం హై స్కూల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ఉందని, కరెంట్ లేదని, ఇక్కడ ప్రత్యేక ట్రాన్స్ఫర్మర్స్ ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పారు.. అలాగే కొంతమందికి పెన్షన్లు నిలిచిపోయాయని, కొడుక్కి ఉద్యోగం వచ్చిందని పెద్ద వయసులో ఉన్న వారి పెన్షన్ నిలిపివేసినట్లు చెప్పారు.. కార్డులో కొడుకు పేరు తొలగిస్తే వృద్ధులకు పెన్షన్ వచ్చే అవకాశం కల్పించాలని కోరారు.. డ్రైవర్స్ కాలనీలో పాఠశాలకు అదనపు తరగతులు కావాలని చెప్పారు.. ఈ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని, మంత్రులు, అధికారులు చెప్పినట్లు సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు..

## విద్యుత్ ఉద్యోగులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



యానాం సెప్టెంబర్ 30, ప్రభాత వార్త :యానాం నియోజకవర్గం యానాం విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రైవేటి కరణ కు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. పుదుచ్చేరి విద్యుత్ శాఖ ప్రైవేటీకరణలో భాగంగా పుదుచ్చేరి వ్యాప్తంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు విద్యుత్ శాఖ కార్యాలయల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్నారు .విద్యుత్ శాఖ ప్రైవేటీకరణ వలన నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా పోతాయని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల లో యువత పూర్తిగా నష్టపోతరాని, ఇప్పుడు ఉన్న ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ప్రజలకు అదనపు విద్యుత్ చార్జీలు బారం పడే అవకాశం ఉందన్నారు, విద్యుత్ ఉద్యోగులు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ,జారి చేసిన టెండర్ ఆదేశాలు రద్దు చేయాలని సమ్మె కొనసాగిస్తున్నామని అన్నారు . ఈ ధర్నాలో మద్దతుగా అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ రాఘవరావు, అసిస్టెంట్ ఇంజనీర్ లంక కృష్ణారావు,మరియు ముగ్గళ్ళ సత్యనారాయణ మూర్తి మరియు ఇతర ఉద్యోగులు పురుషోత్తం, పంపన శ్రీను, మేడ సింహాద్రి, పెసింగి దండయ్య దాసు పాల్గొన్నారు.

## ఘనంగా ఈది అశోక్ పుట్టినరోజు వేడుకలు



గోకవరం సెప్టెంబర్ 30బీ. ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎంపీపీ భర్త,వెదురుపాక మాజీ ఎంపీటీసీ ఈది అశోక్ పుట్టిన రోజు వేడుకలు గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మంగ రౌతు రామకృష్ణ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.పలువురు ఫోన్ ద్వారా, వాట్సాప్ ద్వారాజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో గోకవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ,బత్తుల నత్తిబాబు,సాలవు నలమహారాజు,కోన శివ నాయుడు,మోర్త చిట్టిబాబు,మింది నరేంద్ర, రామిశెట్టి సత్యనారాయణ బొట్టా రామకృష్ణ,పిట్టా అరుణ్ బాబు,చింతాటి వెంకన్న,చీకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్లు న్యాయమైన కోరికను పరిష్కరించాలి



రావులపాలెం, సెప్టెంబరు 30 ( ప్రభాతవార్త) : భారతీయ జీవిత బీమా సంస్థ ఆల్ ఇండియా ఏజెంట్ల అసోసియేషన్(లియాపీ) పిలుపుమేరకు రావులపాలెం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏజెంట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాయుడు వెంకట్రావు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాజమండ్రి డివిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు రావుల మాధవరావు, ప్రధాన కార్యదర్శి మాలే నాగబాబులు ముఖ్య అతిథులుగా హాజరై ఎల్ఐసి ఏజెంట్లు ఎదురుచూస్తున్న పలు సమసైలపై చర్చించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ భారతీయ జీవిత బీమా సంస్థ పాలసీదారులకు ఇస్తున్న బోనస్ ను పెంచాలని పాలసీలపై జీఎస్టీని రద్దు చేయాలని, ఐదు సంవత్సరాలు దాటిన ఇన్సూరెన్స్ పాలసీలను పునరుద్ధరించుకోనేందుకు అవకాశం కల్పించాలని అన్నారు అలాగే ఎల్ఐసి ఏజెంట్లకు గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచాలని ఏజెంట్లు కమిషన్ 2013 -2016 ఐఆర్డిఏ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పెంచాలని ఏజెంట్లు గ్రూపు మెడిక్లయిమ్ వర్తింపజేయాలని ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని ఏజెంట్ పిల్లలకు ఎడ్యుకేషన్ అడ్వాన్స్ ఇవ్వాలని పలు డిమాండ్లు చేశారు ఈ కార్యక్రమంలో తోలేటి బాబ్జి,పి. బ్రహ్మయ్య, కె.గంగాధరరావు, కౌన్సిల్ ఉపాధ్యక్షుడు తులా రామారావు, ఈసీ మెంబర్ మట్టపర్తి శ్రీనివాస్, రావులపాలెం బ్రాంచ్ కోశాధికారి కంచర్ల సాంబమూర్తి చిర్ల వెంకటరెడ్డి, అడబాల వెంకటకృష్ణారావు,కాళ్ళకూరి వెంకట సతీష్, గంధం నరసింహమూర్తి, ఆత్మల నాగేశ్వరరావు, గ్రంధి సుబ్రహ్మణ్యం, చింతం శ్రీనివాసరావు, తాణేలంక బుజ్జిబాబు, పెరవలి వెంకటేశ్వరరావు, పి. ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్ ఒత్తిడి వల్ల కుటుంబంతో యనిమేటర్ ఆత్మహత్యయత్నం...




కొత్తపేట సెప్టెంబర్ 30 (ప్రభాత వార్త): లోన్ సొమ్ము సరిగ్గా జమ అవ్వడంలేదు అని బ్యాంక్ మేనేజర్ ఒత్తిడి కారణంగా కుటుంబంతో యనిమేటర్ ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కొత్తపేటలో జరిగింది .కొత్తపేట కు చెందిన కామిశెట్టి దుర్గ(31) అనే మహిళ డ్వాక్రా యానిమేటర్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుంది.కొత్తపేట శివారు బండారుపేట లో షిరిడీ సాయి డ్వాక్రా మహిళ సంఘం కు ఒక బ్యాంక్ ఆఫ్ బరోడా నందు రూ.3 లక్షల రుణం ఇప్పించగా ఆ రుణాన్ని సరిగా జమ చేయకపోవడంతో బ్యాంక్ మేనేజర్ ఈ యనిమేటర్ ఒత్తిడి చేయడంతో అలాగే తోటి యానిమేటర్లు రూ.13 లక్షలు మోసం చేసినట్లు అసత్య ప్రచారాల చేస్తున్నారనే ఆరోపణలతో మనస్థాపనికి గురై యానిమేటర్ దుర్గ తన కుమారుడు సాగరీస్(21),కుమార్తె లల్లీ(18) లతో కలిసి శుక్రవారం ఉదయం కలుపు మందును కూల్ డ్రింక్ లో కలుపుకుని సేవించడంతో అపస్మారక స్థితి లో చేరగా సమీప బంధువులు సహకారంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనపై ఆత్మహత్యయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ మణికుమార్ తెలిపారు.

## పూర్వపు రికార్డులు ఆధారాలు ఉన్న వాల్మీకులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇప్పించాలంటూ ఎమ్మెల్యేకు సంఘ నేతలు మొర



అడ్డతీగల, సెప్టెంబరు30, ప్రభాత వార్త: పూర్వపు రికార్డుల ఆధారాలు ఉన్న వాల్మీకి తెగస్తులకు కుల ధ్రువ పత్రాల జారీ నిబంధనలు ప్రకారం పరిశీలించి తక్షణమే అర్హులైన వారికి కులధ్రువ పత్రాలను మంజూరు చేయాలని కోరుతూ రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మిని కలిసి శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించామని వాల్మీకి సంఘ నాయకులు నడగట్ల రమేష్ బాబు, బోండ్ల ప్రభాకర్ రావులు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. వాల్మీకి తెగస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని , జీవో నెంబర్ 56, గిరిజన తెగల మధ్య విద్వేషాలు పెట్టే సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కు ఇచ్చిన అర్జీలో కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ధనలక్ష్మి అర్హులైన వారిని పరిశీలించి తక్షణమే వారికి కుల ధ్రువపత్రాలు మంజూరు చేయాలని అడ్డతీగల మండల రెవెన్యూ అధికారి సిహెచ్ శ్రీనివాసరావుకు ఫోన్ లో సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మిర్తివాడ రాజబాబు, ఎల్. శివ, కె. పాపారావు, డి. దుర్గాప్రసాద్,పి.రవి పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు వితరణ




కూనవరం ప్రభాతవార్త సెప్టెంబరు30 : అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో కూనవరం లో వున్న 650 వరద బాధిత కుటుంబాలకు దుప్పట్లు టవల్స్ లుంగీ స్టీల్ ప్లేట్ స్టీల్ గ్లాస్ లను శుక్రవారం ప్రముఖ వైద్యులు వెంకయ్య చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులు కొత్త రాంమ్మోహన్ రావు కొత్త రాజాస్థానికులు గోరు.గౌరీ మేడిది నాగేంద్ర నందికొండ నరసింహారావు అమరా బుజ్జిబాబు కొత్త రామయ్య ఫణి తదితరులు పాల్గొన్నారు. పలువురు వారి సేవలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## రైతుల సహకారంతోనే సహకార సంఘాలు అభివృద్ధి.. ఎంపీపీ దొమ్మేటి..



అంబాజీపేట, సెప్టెంబరు 30, ప్రభాతవార్త : రైతుల సహకారంతోనే సంఘాలు అభివృద్ధి సాధిస్తాయని, వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో చెల్లించాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట సహకార సంఘ 86వ మహాజన సభ సంఘ కార్యాలయ భవనంలో త్రిసభ్య కమిటీ చైర్పర్సన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు ( కోటబాబు) అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి రైతుల సహకారం ఎంతో అవసరమని, పంట రుణాలను తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించడం ద్వారా సంఘ అభివృద్ధితో పాటు, మరి కొందరి రైతులకు రుణాలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. వడ్డీ రాయితీలను రైతులకు త్వరతిగతిన చెల్లించాలని సూచించారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. రైతు బరోసాకేంద్రాల ద్వారా రైతులకు ఎన్నో సేవలందిస్తున్నారన్నారు. మండల వ్యవసాయాధికారి సీహెచ్.డి. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలు, ఎరువులు కొనుగోలు, పంటల బీమా నమోదు తదితర విషయాలను వివరించారు. భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల జమ్మీల్ మాట్లాడుతూ స్థానిక సహకార సంఘంలో 1140 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని, వీరి ద్వారా రూ.1.07 కోట్లు షేర్ ధనం సమకూరిందన్నారు. సంఘ సేవలను 640 మంది రైతులే వినియోగించుకుంటున్నారన్నారు. మిగిలిన సభ్యులు సంఘం సేవలను ఏదో రకంగా వినియోగించుకుని సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. తొలుత స్థానిక సొసైటీ సీఈఓ కుంపట్ల అయ్యప్ప నాయుడు బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. 2021-22లో ఆరు నెలల కాలానికి రూ.5 లక్షలు నికరలాభం ఆర్జించిందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ డైరెక్టర్లు చప్పిడి రాజు, గోసంగి గంగిశెట్టి,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సర్పంచిలు నాగాబత్తుల శాంతకుమారి, మద్దింశెట్టి నాగ సత్య చంద్ర సుబ్బారావు, ఎంపీటీసీ వాకపల్లి శ్రీ వెంకట కాశీ విశ్వనాథం, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎం.ఎం. శెట్టి, రైతులు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పత్తి దత్తుడు, ఉప్పుగంటి భాస్కరరావు, పితాని ఆనందరావు, మట్టపర్తి గోపాలకృష్ణ, మైలా ఆనందరావు, మంతెన కోటేశ్వరరావు,చప్పిడి శ్రీరామకృష్ణ, చప్పిడి సుబ్రహ్మణ్యం వాకపల్లి శ్రీను, మద్దింశెట్టి నాగబాబు, కేతా రాజు, మట్టపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## వినాయకుని గుడిని ఢీ కొట్టిన కాలేజీ బస్సు...తప్పిన పెనుప్రమాదం



అయినవిల్లి, సెప్టెంబర్ 30 ( ప్రభాత వార్త) : అతివేగంగా.. అజాగ్రత్తగా ప్రయాణిస్తున్న ఓ ప్రైవేట్ కాలేజీ బస్సు అదుపుతప్పి వెనకనుంచి ఆటోను ఢీకొట్టడమే కాకుండా వినాయక గుడిని ఢీ కొట్టి నిలిచిపోయింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామంలో నల్లమిల్లి హేమలత నారాయణరావు కళ్యాణ వేదికను ఆనుకుని ఉన్న వినాయకుని గుడిని శుక్రవారం బివిసి ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన బస్సు శుక్రవారం అదుపు తప్పి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వినాయకుని గుడి , బస్సు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 30 మంది విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఈ ప్రమాదంలో వినాయకుడు గుడి వద్ద ఆగి ఉన్న ఆటోలోనే ఆటో డ్రైవర్ దేవునికి ప్రార్ధన చేసుకుంటుండగా అతివేగంగా వచ్చిన ఆ కాలేజీ బస్సు ఆటోను వెనుక నుండి ఢీకొనడంతో ఆటో డ్రైవర్ వాకా వెంకటేశ్వరరావుకు బలమైన గాయాలు అయ్యాయి. బాధితుడిని వైద్యం నిమిత్తం అమలాపురం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు అయింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.బివిసి ఇంజనీరింగ్ కాలేజీ బస్సు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని ఎప్పటిలాగే యధావిధిగా ముక్తేశ్వరం వైపు నుంచి అమలాపురం వెల్లుతున్న కాలేజీ బస్సు సిరిపల్లి గ్రామం వచ్చే సరికి అదుపు తప్పడంతో ప్రమాదం సంభవించింది.కాగా కాలేజీ బస్ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యారు.

## త్రిబుల్ ఐటీ కి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక



శంఖవరం సెప్టెంబర్ 30 ప్రభాతవార్త త్రిబుల్ ఐటీ ఫలితాల్లో శంఖవరం మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలిపారు ఫలితాలు పై శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు త్రిబుల్ ఐటీ ఫలితాల్లో శంఖవరం మోడల్ స్కూల్లో పదో తరగతి చదివిన బుర్ర శ్రీ చార్మి వీర వెంకటలక్ష్మి కి శ్రీకాకుళం త్రిబుల్ ఐటీ లో సీట్ రావడం జరిగింది అన్నారు ఎంపికైన విద్యార్థినిని కళాశాల సిబ్బంది గ్రామస్తులు విద్య కమిటీ చైర్మన్ అప్పారావు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన




తొండంగి సెప్టెంబర్ 30 ప్రభాతవార్త : శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో దేవీ నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. తొండింగి మండలం ఏవి నగరం గ్రామంలో వేంచేసి ఉన్న కళ్యాణ్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నవరాత్రులు ఐదో రోజు సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారు అవతారం సందర్భంగా లక్ష కుంకుమార్చన స్వామివారి సన్నిధానంలో వైభవంగా నిర్ణయించడం జరిగింది గ్రామస్తుల పరిసర గ్రామాల నుండి మహిళల విశేష సంఖ్యలో పాల్గొని తమ చేతులతో స్వయంగా కుంకుమ పూజ చేపట్టారు పూజ అనంతరం మంత్రపుష్పం నీరాజనం స్వామివారి దర్శనం కల్పించారు అనంతరం పూజలో పాల్గొని భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు ఆలయ ధర్మకర్త యనమల నాగేశ్వర రావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం లు చేపట్టడం జరిగింది కార్యక్రమంలో వివిధ గ్రామాలు నుండి భక్తులు మరియు భవానీలు పాల్గొనడం జరిగింది.

# తెదేపా హయాంలో దళిత నాయకులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి

మామిడికుదురు. సెప్టెంబర్ 30. ప్రభాత.వార్త : గతంలో మగటపల్లి దళిత యువకుడి పై జరిగిన హత్యాయత్నం సంఘటనలో దోషులను అరెస్ట్ చెయ్యమని పోలీస్ అధికారులను అడిగినందుకు దళిత నాయకులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తెయ్యాలని దళిత నాయకులు మామిడికుదురులో జరిగిన జగనన్న చేయూత పథకం కార్యక్రమం అనంతరం రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు,గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కోరడం జరిగింది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యేలు నగరం ఎసై ను పిలిచి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దళిత నాయకుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేవేసేవిధంగా ఉన్నత పోలిస్ అధికారులతో మాట్లాడతామని అంతవరకూ దళిత నాయకులను వేదించవద్దు అని చెప్పారు. ఎస్సీ నియోజకవర్గలలో దళిత నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేలు స్పందించిన తీరు పై దళిత నాయకులు బత్తుల మురళీకృష్ణ,బత్తుల జనార్ధనరావు, శెట్టిబత్తుల విజయకుమార్,తాడి శేఖర్, మట్టా పృధ్వి, పల్లి శ్రీను, మాంద్రు శ్రీను, హర్షం వ్యక్తం చేశారు

# అన్నదాన ట్రస్ట్ కు భారీ విరాళాలు





ఆత్రేయపురం, సెప్టెంబర్ 30( ప్రభాత వార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి సహిత ఐశ్వర్య లక్ష్మీ హెూమం, సామూహిక అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు. అలాగే ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి భక్తులు భారీగా విరాళాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. ఆయన గురువారం ఆలయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు ,దాతలు, ప్రజల సహకారంతో ఆలయంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నట్లు తెలిపారు. కాగా ఆలయ అన్నదాన ట్రస్టుకు గోపాలపురం కు చెందిన కొవ్వూరు నాగిరెడ్డి 1 లక్ష రూపాయలు, పెనుమంట్రకు చెందిన వి శ్రీనివాసరెడ్డి 10 వేల రూపాయలు, ధవళేశ్వరం కు చెందిన కే నాగ ధీరేంద్ర 10 వేల 116 రూపాయలు, రాజానగరం కు చెందిన జి రామకృష్ణ 25 వేల రూపాయలు, ఆకివీడుకు చెందిన ఎన్ నాగరాజు శ్రీమతి సుధారాణి దంపతులు 10వేల, రూపాయలు, అమలాపురం కు చెందిన కే దుర్గాప్రసాద్ శ్రీమతి భవానీ దంపతులు 10వేల 116 రూపాయలు, తాడేపల్లిగూడెంకు చెందిన పి పకీర్ రాజు 10వేల16 రూపాయలు, పాలకొల్లుకు చెందిన బి నాగ సూర్య జగన్మోహనరావు 10 వేల 116 రూపాయలు, రాజమహేంద్రవరం కు చెందిన జి శ్రీనివాస్ శ్రీమతి వీర వెంకట నాగ దుర్గాదేవి దంపతులు 10వేల 116 రూపాయలు, నిడమర్రుకు చెందిన ఏ రాంప్రసాద్ 10వేల116 రూపాయలు, కడియపులంకకు చెందిన పి గంగారావు 10 వేల 116 రూపాయలు, మండపేట కు చెందిన ఎన్.దొరబాబు 10 వేలు రూపాయలు విరాళాలుగా అందజేశారు. వీరికి ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు ఆధ్వర్యంలో ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు పర్యవేక్షణలో వైయస్ఆర్సీపీ కీలక నేత మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎం ఎస్ ఆర్ ), ఆలయ సూపరింటెంట్ లు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పి. సురేష్ రాజు, మన్యం భాను, మెర్ల వెంకటేశ్వరరావు, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ , రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు, సిబ్బంది రామానుజన్, దాతలకు అన్నదాన బాండు, స్వామి వారి ఫోటో లు, తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. అలాగే వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అన్నదాన ట్రస్ట్ కు మొయినాబాద్ కు చెందిన జటావల్లభు ల ఆనంద ప్రసాదు 1 లక్ష రూపాయలు, పెదగాడవల్లికి చెందిన ఎన్ ఉమామహేశ్వరి 10వేలు రూపాయలు, నిడదవోలుకు చెందిన ఎం రామ గోవింద్ శ్రీమతి అనురాధ దంపతులు 11 వేల 5వందల రూపాయలు, తణుకు కు చెందిన ఏ వెంకటరమణమూర్తి శ్రీమతి ఆనంద్ లక్ష్మీ దంపతులు 10వేల 116 రూపాయలు విరాళాలుగా సమర్పించారు. ఈ దాతలు స్వామిని దర్శించిన అనంతరం స్వామి వారి ఫోటో తీర్థప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. అలాగే ఆలయ ఆవరణలో ప్రత్యేక రీతిలో నిర్వహిస్తున్న గోశాల నిమిత్తం విరాళాలు అందించి ప్రోత్సహించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. హైదరాబాదుకు చెందిన జి అనిల్ కుమార్ 10 వేల 116రూపాయలు, భీమవరానికి చెందిన టి ఇషిక ప్రణవి 10 వేల 116రూపాయలు, టి ప్రతీక్ 10 వేల 116 రూపాయలు, టి సుభద్ర 10 వేల 116 రూపాయలు, టీవీఎస్ ఫణీంద్రమోహన్ 10వేల116 రూపాయలు, టీవీఎన్ శాంతి శోభ 10వేల116 రూపాయలు, టి వెంకన్న 10వేల 116 రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ దాతలకు ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు గోశాలకు విరాళం అందించిన దాతలకు స్వామి వారి ఫోటోలు ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# బొలోరా వ్యాన్ లో 552 కేజీల గంజాయి స్వాధీనం



గండేపల్లి,సెప్టెంబర్30(ప్రభాతవార్త): మండలకేంద్రమైన గండేపల్లి గ్రామ శివారులో బోలోరా వ్యాన్ లో తరలిస్తున్న 23 గోనె సంచులలో గంజాయి సుమారు రూ 16,56,000 లక్షల విలువచేసే 552 కేజీల గంజాయిని అదుపులోకి తీసుకున్నట్లు జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం రవీంద్రబాబు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జిల్లాలో గంజాయి రవాణా అక్రమాలపై పోలీసులు విస్తృతంగా దాడులు చేసి గంజాయి ముఠాకలను అరెస్ట్ చేయడం జరుగుతుందని సిఐ బి సూర్యఅప్పారావు తెలిపారు. జగ్గంపేట సిఐ బి సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై గణేష్ కుమార్ కు రాబడిన ముందస్తు సమాచారం మేరకు గండేపల్లి ఇసుక స్టాక్ పాయింట్ వద్ద ఒక బోలోరా ఆగి గంజాయి ఉన్నదని సమాచారంపై తాసిల్దారు చిన్నారావు మరియు మధ్యవర్తులతో ఆ ప్రదేశం వద్దకు వెళ్లగా అక్కడ వేన్ నెంబర్ ఏపీ జీరో ఫైవ్ టి ఎల్ 1158 వ్యాన్ ఉంది ఉంది. ఆ వ్యాను ను సోదా చేయగా పచ్చి అరటి గెలల లోడు క్రింద కప్పబడి 23 గోనెసంచెలలో గంజాయి బస్తాలు లోడ్ చేసి గుట్టుగా రవాణా చేస్తున్నారని సిఐ తెలిపారు. చుట్టుపక్కల అనుమానితుల గురించి వెతకగా ఎటువంటి ఆచూకీ తెలియలేదని తెలిపారు.గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అధిక మొత్తంలో గంజాయి రవాణాను చాకచక్యంగా నిఘా ఉంచి పట్టుకున్న పెద్దాపురం ఐ సి డి.ఎస్.పి ఎస్ మురళీమోహన్, ఎస్ బి డిఎస్పి అంబికా ప్రసాద్, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్సై వై గణేష్ కుమార్ ను వారి బృందాన్ని ఎస్ పి ఎం రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

# తెలివితేటల్ని నైపుణ్యాలుగా మార్చుకోగలగాలి.!



అమలాపురం రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాత వార్త): ప్రతి విద్యార్థీ స్వతహాగా తనకున్న తెలివితేటలను సాంకేతిక నైపుణ్యాలుగా మార్చుకోవాలని, తద్వారా ఔద్యోగికత సాధించగలరని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డా. శ్రీపాద రామకృష్ణ ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచించారు. భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు "ఇంజినీరింగ్ విద్య- జీవన నైపుణ్యాలు" అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు మనోవిజ్ఞానవేత్త డా. శ్రీపాద రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పిలుపునిచ్చారు. విద్యార్థులుగా రానున్న నాలుగు సంవత్సరాలలోనూ విద్యతో పాటు జీవన నైపుణ్యాలను నేర్చుకున్నప్పడే పరిపూర్ణమైన ఇంజనీర్లుగా సమాజానికి వినియోగపడగలరని సోదాహరణంగా వివరించారు. తల్లిదండ్రులతో, స్నేహితులతో, అధ్యాపకులతో, సమాజంలోని వివిధ వర్గాల పౌరులతో మెలగవలసిన పద్ధతులు వివరించి ప్రవర్తనా సంబంధమైన విద్యార్థుల సమస్యలకు పరిష్కారాలు సూచించారు. ఇటువంటి కార్యక్రమాలతో విద్యార్థుల మనోశక్తి పెంపొందుతుందని అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా. జె.వి.జి. రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీవీసీ అధినేత బోనం కనకయ్య, ఛైర్మన్ కృష్ణ సతీష్, కార్యనిర్వాహణాధికారి జె. కృష్ణారావు,విభాగాధిపతి డా. గమిని మూర్తి తదితరులు పాల్గొన్నారు

# పథకాలు, కార్యక్రమాల పూర్తిస్థాయి అమలుకు అధికారులు కృషిచేయాలి

## - ఎంపి వంగా గీతా విశ్వనాథ్




కాకినాడ సిటీ సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) :విస్తృత ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల పూర్తిస్థాయి అమలుకు అధికారులు కృషిచేయాలని.. ప్రజా ప్రతినిధుల సహకారం, సమన్వయంతో జిల్లాను ముందు వరుసలో నిలపాలని కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ, జిల్లా ప్రజాపరిషత్ సమావేశమందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ వంగా గీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జెడ్పీ ఛైర్‌పర్సన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రగతిని సమీక్షించారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం), దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి, ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్‌మెంట్ స్కీమ్, జాతీయ గ్రామీణ తాగునీటి కార్యక్రమం, స్వచ్ఛ భారత్ మిషన్, మధ్యాహ్న భోజన పథకం, పీఎంఏవై, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తదితరాలతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పురోగతిని తెలుసుకోవడంతో పాటు సమస్యలను గుర్తించి.. తక్షణం సరిచేసేందుకు ఈ దిశ సమావేశం ఉపయోగపడుతుందని.. డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల వారీగా కూడా సమావేశాల నిర్వహణకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రుల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పన జరుగుతోందన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీల సమావేశాలు ఎప్పటికప్పుడు జరపడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే చర్యల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే వెంటనే సరిదిద్దేందుకు, భవిష్యత్ ప్రణాళికాయుత కార్యాచరణకు అవకాశముంటుందన్నారు. కాకినాడ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకం కింద 565 ఆవాసాల్లో శతశాతం తాగునీటి కుళాయిలను ఏర్పాటుచేసేందుకు కేంద్ర ప్రభుత్వ వాటా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతం మొత్తం రూ. 245 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. చాలా ముఖ్యమైన ఈ పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషిచేయాలని సూచించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుకు ఈ-క్రాప్ బుకింగ్ చాలా ముఖ్యమైనదని.. ఇందులో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఈసారి వీఏఏ, వీఆర్‌వో జాయింట్ అజమాయిషీతో క్రాప్ బుకింగ్ చేస్తున్నట్లు ఎంపీ వివరించారు. కొత్త పీహెచ్‌సీలు, గైనిక్ వైద్యుల అందుబాటు, కాలనీల విస్తరణ ప్రాంతాల్లో కరెంటు స్తంభాల ఏర్పాటు, జల్ జీవన్ మిషన్ పనులు తదితరాలపై ఎంపీపీలు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీ వంగా గీత తెలిపారు. వైద్య విద్య ఔత్సాహికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీట్ మెడికల్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు చొరవచూపిన ఎంపీ వంగా గీతకు స్థానిక ప్రజాప్రతినిధులు సమావేశం సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# జనసేన నాయకుల ప్రత్యేక పూజలు..



అల్లవరం, సెప్టెంబర్ 30 ( ప్రభాతవార్త): దేవి నవరాత్రులు పురస్కరించుకుని శుక్రవారం జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అల్లవరం సెంటర్లో వేంచేసియున్న శ్రీ విజయ గణపతి శ్రీ విజయ దుర్గా అమ్మవారిని దర్శించుకుని అన్న సమాధారన లో అమలాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు పాల్గొన్నారు. ,జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి. సందాడి శీను బాబు, అల్లవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు మోకా బాలయోగి, అల్లవరం గ్రామ ఉపసర్పంచ్. కంకిపాటి వీరబాబు. అల్లవరం గ్రామ కమిటీ అధ్యక్షులు కంకిపాటి సుబ్బారావు, మొయిల సోమరాజు, బండిగుప్తాపు. పాండు, కామిశెట్టి వెంకటరత్నం, బొర్రా. ఫణి, వర్రే. సూరిబాబు, వంగా. నాయుడు, బండిగుప్తాపు నారాయణరావు , అల్లవరం జనసేన కార్యకర్తలు, జన సైనికులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ పై దాడులు అప్రజాస్వామికం

## -బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి



కాకినాడ రూరల్, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీపై చేస్తున్న దాడులు అప్రజా స్వామీకం అని, రాష్ట్రంలో వైసిపి పాలన వైఫల్యాలు ఎండగట్టాటానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నామనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక హెలికాన్ టైమ్స్ క్లబ్ నందు భాజపా నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వైసిపి పాలనపై తీవ్ర ఆరోపణలు చేసారు. ఏపీలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ముకాస్తు ఐపీఎస్ అంటే వైసిపి అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా లో అధికార పార్టీ కి వ్యతిరేకంగా పోస్టు పెడితే గంటలో అరెస్టు చేస్తున్న పోలీసులు రాష్ట్రంలో వివిధ దేవాలయాలలో దాడులు,దుర్ఘటనలు చేసిన వ్యక్తులను ఎందుకు అరెస్ట్ చేయలేకపోతున్నారనీ ప్రశ్నించారు. విజయనగరం రామతీర్థం లో శ్రీరాముడి విగ్రహం తల తెగనరికినా, అంతర్వేది లో రథం తగలపెడితే ఇంతవరకు ఎందుకు పట్టుకోలేక పోయారనీ దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలకు మేలు చేసారని 175 సీట్లు ఎలా గెలుస్తారనీ ఎద్దేవా చేసారు. వైసిపి పార్టీకు అండగా ఉండే ఉద్యోగులనే మోసం చేసారనీ, ఆలయాలలో దేవుడికి ఇచ్చే కానుకలు కూడా ఆన్ లైన్ లో జరుగుతుంటే లిక్కర్ షాపుల దగ్గర మాత్రం క్యాష్ మాత్రమే తీసుకుంటున్నారు ఎందుకని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత ల్యాండ్, శాండ్, మైన్స్, లిక్కర్ ఈ నాలుగే అభివృద్ధి చెందాయనీ వాటి ద్వారా వచ్చే అక్రమ సంపాదనతో వచ్చే ఎన్నికల్లో గెలవాలనీ చూస్తున్నారనీ ఆరోపించారు. బ్రతికి ఉండగానే సంక్షేమ పథకాలకు వారి పేర్లు పెట్టుకున్న ఘనత చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి లకే దక్కుతుందని ఎద్దేవా చేసారు. దేశంలో దాదాపు 550 సంక్షేమ పథకాలు భాజపా ప్రభుత్వం పెట్టిందనీ ఏ ఒక్క పథకానికి తమ నాయకుల పేర్లు పెట్టీకోలేదనీ గుర్తు చేసారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ ఇస్తామని బిజెపి మాట ఇచ్చిందనీ హామీ మేరకు భూసేకరణ చేసామనీ, పనులు సైతం జరుగుతున్నాయనీ అన్నారు. కోనసీమ రైల్వే లైన్ కు రాష్ట్ర ప్రభుత్వం వాట సొమ్ము ఇవ్వలేక పక్కన పెట్టె సిందని రాష్ట్ర ప్రభుత్వానికి తెల్ల వారితే బిజెపి పై విష ప్రచారం చేయడం తప్ప మరో పనిలేదని అన్నారు. వైసిపి నాయకులు కళ్ళు తెరిచి చూస్తే రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ఇస్తున్న సహాకారం కనిపిస్తుందనీ, ఒక విజన్ లేని వంశపారంపర్యంగా నడిపే ప్రాంతీయా పార్టీలు ప్రమాదకరమనీ రాష్ట్రంలో భాజపా స్థాయిలో జనసేన పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందనీ, పవన్ కళ్యాణ్ కడిగిన ముత్యం అని అన్నారు. వైసిపి పార్టీ ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేయాలని చూస్తుందనీ, కాంగ్రెస్ పార్టీ బతకాలని బిజెపి కోరుకుంటుంది. దానికి గల కారణం నిర్మాణాత్మకమైన ప్రతిపక్షం ఏ ప్రభుత్వం లోనైనా ఉండాలని అన్నారు. పోలవరానికి ఇప్పటి వరకు ఖర్చు పెట్టిన ప్రతి రూపాయి బిజెపి ఇచ్చిందే రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదు కమీషన్ల కోసం కాంట్రాక్టులు మార్చుకోవడం తప్ప వైసిపి ప్రభుత్వం చేసిన ఘనత ఏమీలేదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వేటుకూరి సూర్యనారాయణ రాజు, ముత్తా నవీన్ కృష్ణ,గట్టి సత్యనారాయణ,మాలకొండయ్య,పెద్దిరెడ్డి రవికిరణ్,నల్లా పవన్ ,రంబాల వెంకటేశ్వరరావు,చెక్క రమేష్ బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps